VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K. U.S.A., New Zealand)
QUALITY SERVICE SINCE 1997
AAERI MEMBER QEAC No. E334
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20, INDIA
: 91(40) 27628104, 27674007
: victoria.ashoknagar@gmail.com
: //www.victoriaoverseas.com


# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 336, పేజీలు - 08

శుక్రవారం, మార్చి 22, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati


MAHESH KUMAR KOVURY CELL 9885624338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MENS'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

# ఢిల్లీ సీఎం అరెస్ట్



- కేజ్రీవాల్ నివాసంలోనే రెండు గంటల పాటు విచారించిన ఈడీ అధికారులు
- ఆ తర్వాత అరెస్ట్ చేసినట్లు ప్రకటన
- కేజ్రీవాల్ అరెస్టైనా రాజీనామా చేయరని ముందే చెప్పిన స్పీకర్
- జైలు నుంచే సీఎం పరిపాలిస్తారన్న స్పీకర్





**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. మద్యం కుంభకోణం కేసులో ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు గురువారం రాత్రి అరెస్ట్ చేశారు. సుమారు రెండు గంటలపాటు ఆయన నివాసంలోనే విచారించిన ఈడీ అధికారులు ఆ తర్వాత అరెస్ట్ చేసి ఈడీ కార్యాలయానికి తరలించారు. అంతకుముందు సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఫోన్‌ను సీజ్ చేశారు. తొలుత దాదాపు 12 మంది అధికారులతో కూడిన ఈడీ బృందం ఆయనకు పదోసారి సమన్లు ఇచ్చేందుకు వెళ్లిన తర్వాత ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. కేజ్రీవాల్‌ను దాదాపు రెండు గంటలపాటు విచారించి అదుపులోకి తీసుకున్నారు. తాజా పరిణామాలతో సీఎం ఇంటి వద్ద భారీగా పోలీసులు మోహరించారు. మరోవైపు ఆప్ కార్యకర్తలు, నేతలు చేరుకుని కేంద్రంలోని బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగడంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.కాగా, లిక్కర్ పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో విచారణకు రావాలని ఇప్పటికే తొమ్మిది సార్లు సమన్లు ఇచ్చినా కేజ్రీవాల్ హాజరయ్యేందుకు నిరాకరించిన విషయం తెలిసిందే. మరోవైపు, ఈ కేసులో కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టులో గురువారం ఊరట లభించలేదు. అరెస్టు నుంచి మినహాయింపు కల్పించేందుకు ఇప్పటికిప్పుడు ఆదేశాలిచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ప్రస్తుతం ఈ కేసు పురోగతి దృష్ట్యా ఇందులో తాము జోక్యం చేసుకోలేమని హైకోర్టు తేల్చి చెప్పిన గంటల వ్యవధిలోనే ఈడీ అధికారులు ఆయన ఇంటికి చేరుకుని అరెస్ట్ చేయడం సంచలనంగా మారింది.

**కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామా**

6లో

# మోదీకి ఈసీ షాక్

**- వికసిత్ భారత్ మెసేజ్‌లు ఆపేయాలని ఆదేశం**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** లోక్‌సభ ఎన్నికల వేళ కేంద్ర ప్రభుత్వానికి కేంద్ర ఎన్నికల సంఘం బిగ్ షాక్ ఇచ్చింది. సోషల్ మీడియాలో వస్తున్న వికసిత్ భారత్ ప్రచారాన్ని ఆపాలని ఆదేశాలు జారీ చేసింది. దేశంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత ఇలా సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేయడం మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌కు విరుద్ధం అని తేల్చి చెప్పింది. తక్షణమే వాట్సాప్‌లో వస్తున్న వికసిత్ భారత్ మెసేజ్‌లను నిలిపివేయాలని ఆదేశించింది. ఈ మేరకు కేంద్ర ఐటీ శాఖకు ఈసీ నోటీసులు జారీ చేసింది. ప్రస్తుతం ఎన్నికల కోడ్ దేశంలో అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ఈ వికసిత్ భారత్ క్యాంపెయిన్‌ను ఆపాలని తెలిపింది. ఎన్నికల షెడ్యూల్ విడుదలై కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత గత కొన్ని రోజులుగా దేశంలోని అందరి వాట్సాప్‌లలో ఈ వికసిత్ భారతకు సంబంధించిన మెసేజ్‌లు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఇది ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడమేనని ఈసీకి ఫిర్యాదు చేశాయి. దీంతో రంగంలోకి దిగిన ఈసీ ఆ ఫిర్యాదులను పరిగణలోకి తీసుకుని తాజాగా ఆదేశాలు ఇచ్చింది. ఈ క్రమంలోనే వెంటనే వికసిత్ భారత్

6లో

## చంద్రబాబుతో పవన్ సమావేశం

**- ఎన్నికల ప్రచార సమన్వయంపై కీలక నిర్ణయాలు**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** జనసేన అధినేత పవన్ కల్యాణ్ హైదరాబాద్ లో చంద్రబాబు నివాసానికి మరోసారి వెళ్లారు. చంద్రబాబు 26వ తేదీ నుంచి ప్రచారం ప్రారంభించనున్నారు. పవన్ కళ్యాణ్ కూడా ఒక రోజు అటూ ఇటూగా ప్రచారం ప్రారంభించబోతున్నారు. ఈ క్రమంలో ప్రచార సమన్వయం, బహిరంగసభలతో పాటు ఇతర అంశాలపైనా చర్చలు జరిపారు. అలాగే పెండింగ్

6లో

## 57 మందితో కాంగ్రెస్ 3వ జాబితా

**- తెలంగాణలో ఐదు సీట్లకు అభ్యర్థులు ఖరారు**



**హైదరాబాద్ / న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** లోక్ సభ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ మూడో జాబితా (తెలంగాణ) విడుదల చేసింది. మొత్తం 57 మందితో విడుదల చేసిన ఈ జాబితాలో తెలంగాణ నుంచి ఐదుగురు అభ్యర్థులను ప్రకటించారు. కీలకమైన మల్కాజ్‌గిరి స్థానం నుంచి మాజీ

6లో

# రేవంత్‌కు కేసీఆర్ కొత్త సవాల్

**- నేరుగా బరిలోకి.?**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో లోక్ సభ ఎన్నికల పర్వం ఉత్కంఠ పెంచుతుంది. సీఎం రేవంత్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. బీజేపీ సత్తా చాటాలని ప్రయత్నాలు చేస్తుంది. మాజీ సీఎం కేసీఆర్ కు ఎన్నికలు సవాల్ గా మారుతున్నాయి. కేసీఆర్ ఇప్పుడు కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.

**మూడు పార్టీల పోరు**

పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఇప్పటికే ప్రధాన పార్టీలు తమ అభ్యర్థులను ఖరారు చేస్తున్నాయి. బీజేపీ, కాంగ్రెస్ తమ జాబితాలను విడుదల చేశాయి. కేసీఆర్ తమ అభ్యర్థుల ఎంపికలో ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని జహీరాబాద్ టిక్కెట్ నో ప్రకటించినా, మెదక్ విషయంలో మాత్రం నిర్ణయం తీసుకోలేదు. తొలుత మెదక్ నుంచి ఒంటేరు ప్రతాపరెడ్డిని బరిలోకి దింపాలని నిర్ణయించినట్లు ప్రచారం



జరిగింది. కాంగ్రెస్ అభ్యర్థి ఎవరనేది స్పష్టత వచ్చిన తర్వాతనే తమ అభ్యర్థిని అధికారికంగా ప్రకటించాలని కేసీఆర్

6లో

## విశాఖలో సీబీఐ ఆపరేషన్ గరుడ

**- పోర్టులో వేల కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం**

6లో



# బీజేపీ మూడో జాబితా విడుదల

**- మరోసారి బరిలోకి తమిళిసై**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** భారతీయ జనతా పార్టీ లోక్‌సభ ఎన్నికల్లో ఈసారి 400కి పైగా సీట్లు సాధించాలని ప్లాన్ చేస్తోంది. ఇదివరకే రెండు జాబితాలు విడుదల చేసిన బీజేపీ అధిష్టానం గురువారం నాడు 9 మంది అభ్యర్థులతో మూడో జాబితాను విడుదల చేసింది. ఇటీవల తెలంగాణ గవర్నర్ పదవికి, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ పదవులకు రాజీనామా చేసిన తమిళిసై సౌందరరాజన్.. లోక్‌సభ ఎన్నికల బరిలోకి దిగారు. తమిళిసై చెన్నై సౌత్ నుంచి పోటీ చేయనున్నారు. గవర్నవర్ పదవులకు రాజీనామా చేసిన అనంతరం తమిళిసై మరోసారి బీజేపీలో చేరారు. దాంతో ఆమె మరోసారి లోక్‌సభ ఎన్నికల బరిలోకి దిగనున్నారని అంతా భావించారు. అనుకున్నట్లుగానే బీజేపీ తమిళిసైపై నమ్మకం ఉంచి చెన్నై సౌత్ నుంచి ఆమెకు సీటు ఖరారు చేసింది.

6లో

## ఎన్నికల తర్వాత పొంగులేటి సీఎం అవుతారా.?

**- కాంగ్రెస్‌లో ఏం జరుగుతోంది.?**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ఏకనాథ్ షిండేగా పార్లమెంట్ ఎన్నికల తర్వాత మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అవుతారని కొంత మంది సోషల్ మీడియా ఇంటర్వ్యూల్లో ప్రచారం చేస్తున్నారు. ఈ అంశంపై మీడియా ప్రతినిధులతో మాట్లాడినప్పుడు స్పందించారు పొంగులేటి శ్రీనివాసరెడ్డి. పార్లమెంట్ ఎన్నికల తరువాత నేనే సీఎం అనడం ఊహాజనితమని మండిపడ్డారు. పళ్ళు ఉన్న చెట్టుకే రాళ్ల దెబ్బలు

6లో

## కాంగ్రెస్ వద్ద రెండు రూపాయలు కూడా లేవు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** లోక్‌సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఓ వైపు సీనియర్లు, జూనియర్లు పార్టీని వీడుతున్నారు. ఇక ఇండియా కూటమిలో ఉన్న పార్టీల మధ్య పొత్తులు, సీట్ల పంపకాలు సజావుగా సాగడం లేదు. అటు అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రచారంలో దూసుకుపోతుంటే కాంగ్రెస్ పార్టీ మాత్రం ఆ మేరకు దూకుడు ప్రదర్శించలేకపోతోంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీకి చెందిన బ్యాంక్ ఖాతాలను ఫ్రీజ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు విధించడంతో మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా హస్తం పార్టీ పరిస్థితి తయారైంది. ఈ క్రమంలోనే ఎన్నికల ప్రచారం

6లో

## ప్రణీత్ రావుకు హైకోర్టులో చుక్కెదురు

**- పిటిషన్ కొట్టేసిన హైకోర్టు**

6లో



# ప్రపంచ జల దినోత్సవ అవగాహన గోడ పత్రిక ఆవిష్కరణ



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నీటి యొక్క ప్రాముఖ్యత,నీరు వృథా, కలుషితం కాకుండా చూడటంపై అవగాహన పెంపొందించే విషయాలను వివరించే గోడ పత్రికను హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ 15వ డివిజన్ జనరల్ మేనేజర్ రాజశేఖర్ వారి కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మార్చి 22 న ఐక్యరాజ్యసమితి సూచనల మేరకు ప్రపంచ నీటి దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు అయన తెలిపారు. దీని యొక్క ప్రధాన ఉద్దేశ్యం నీటి ప్రాముఖ్యతను గురించి అవగాహన కల్పించడం నీటి సంరక్షణ గురించి తెలియజేయటమే అని అన్నారు.ప్రతి సంవత్సరం ఒక నినాదంతో ఈ పండుగ నిర్వహించుకొనుచున్నాము అని అన్నారు. ఈ సంవత్సరం శాంతి కోసం నీరు అనే నినాదంతో జరుపుకున్నట్లు తెలిపారు. ఈ సృష్టిలో సకల జీవరాసులకు గాలి తరువాత నీరే ప్రధానమైనది అని అన్నారు.ఈ భూగోళము పైని సృష్టిలో ఉన్న నీటి వనరులలో 99 శాతం ఉప్పునీరే. ఇందులో 97 శాతం సముద్రాలలో ఉండగా మిగతా నీరు నదులు,చెరువులలో ఉన్నాయి త్రాగేందుకు ఉపయోగపడే జలము కేవలం 1 శాతం మాత్రమే,అందులో 0.86 శాతం చెరువులు, 0.02 శాతం నదులలో, మిగతా 0.12 శాతం భూగర్భ జలాలు గా ఉన్నాయి, ప్రపంచ వ్యాప్తంగా కేవలం 0.3 శాతం నీరు మాత్రమే ఉపయోగపడే విధంగా ఉన్నది, ఈ కొద్ది పాటి వనరులే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 700 కోట్ల పైచిలుకు గల జనాభా యొక్క దాహన్ని ఇతర అవసరాలు తీరుస్తున్నాయి. ప్రపంచ నాగరికతలు నదీ తీరాలు, నీటి వనరుల సమీప ప్రాంతాలలోనే విలసిల్లాయి.జీవము నీటితోనే మొదలయింది. అంతేకాకుండా ప్రపంచానికి ఆహారోత్పత్తులను ఉత్పత్తి చేయడానికి కూడా నీరు చాలా అవసరం, ప్రకృతి అంతా నీటితోనే నడుస్తుంది, అభివృద్ధి జరగాలంటే నీటి వనరులు కావాలి. జీవ వైవిధ్య రక్షణ, జీవం నీటితోనే సాధ్యమవుతుంది. ఇన్ని తెలిసినా నీటిని వృథా చేస్తూ, కలుషితం చేసి విషతుల్యంగా మార్చేస్తున్నాము, ప్రపంచంలో కోట్లాదిమంది త్రాగడానికి నీరు లేక దాహంతో అల్లాడి పోతుంటే నీటిని వృథాగా నేలపాలు చేస్తున్నాం. నీటి వనరులను వ్యర్థాలతో కలుషితం చేసి త్రాగడానికి వీలు లేని విధంగా తయారు చేస్తున్నాం, ప్రపంచంలో పరిశుభ్రమైన నీరు అందక, అనారోగ్యం పాలై వేలాదిమంది చనిపోతున్నారు. ముఖ్యంగా భారతదేశంలో ప్రతి మానవునికి గ్రామాలు చిన్న పట్టణాలలో రోజుకు 130లీటర్లు, నగరాలలో 150లీటర్లు త్రాగడానికి, స్నానానికి, వంటకు ఇత్యాది గృహ అవసరాలకు కనీసంగా కావలసి వస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరెక్టర్ మారబోయిన సదానంద్ యాదవ్, సభ్యులు పాలం శ్రీను, వెంకటేశ్వర్లు, రఘునాథరావు, జివి.రావు, జిల్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు న్యాయం చేయాలి

### విజయ్ కుమార్ నారమళ్ళ గురుదక్షిణ రాష్ట్ర అధ్యక్షులు



**మంథని( ప్రశ్న న్యూస్ )** మంచిర్యాల గోదావరి రోడ్డులోని వివేకానంద పాలిటెక్నిక్ కళాశాలలో ఆర్థిక ఇబ్బందుల పేరు చెప్పి యజమానులు తరగతులు నిర్వహించట్లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, తరగతుల విషయమై యజమానులను విద్యార్థులు ప్రశ్నించగా తమకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని తరగతులు నిర్వహించలేము అని కళాశాల మూసివేస్తామని విద్యార్థులతో యజమానులు చెప్పినట్టు ఆరోపణ చేస్తున్నారు, అకారణంగా విద్యా సంవత్సరం మధ్యలో కళాశాల మూసివేస్తే మా భవిష్యత్తు ఏంటని విద్యార్థులు బాధపడుతున్నారు, ఉన్నతాధికారులకి కలిసినప్పటికీ ఎలాంటి ఉపయోగము లేదని వారు వాపోయారు, కళాశాలలో ఒక పార్ట్నర్ అయినటువంటి లిటిల్ ఫ్లవర్ స్కూల్ మందమర్రి యజమాని సిద్దయ్య పాఠశాల ముందు విద్యార్థులు ఆందోళన కూడా చేశారు, అట్టి విద్యార్థుల పట్ల సిద్దయ్య సతీమణి విద్యార్థులను ఇష్టమొచ్చినట్టుగా తిట్టినట్లు వారు చెప్పారు, అడ్మిషన్లు ఫీజులు తీసుకొని తీరా పరీక్షల సమయంలో ఇలా విద్యార్థుల జీవితాలతో ఆడుకోవడం దారుణమని గురుదక్షిణ అధ్యక్షులు విజయ్ కుమార్ నారమళ్ళ అన్నారు వెంటనే విద్యాధికారులు కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చొరవ తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని లేని పక్షంలో వారితో కలిసి గురుదక్షిణ కమిటీ మంచిర్యాలలో ఆందోళన చేపడుతుందని విజయ్ అన్నారు

## ప్రతి గ్రామపంచాయతీలో 150 మందికి 'ఉపాధి' ప్రణాళికలు

- 20వేల మంది కూలీలు పనిచేస్తున్నారు
- వేసవిలో పూర్తి సౌకర్యాలు కల్పించాలి

– డీఆర్డీఏ పీడీ రవీందర్ రాథోడ్



**మంథని (ప్రశ్న న్యూస్)** పెద్దపల్లి జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీలో 150 మంది కూలీలకు ఉపాధి కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని డీఆర్డీఏ పీడీ రవీందర్ రాథోడ్ అన్నారు. గురువారం రత్నాపూర్ పరిధిలోని రామగిరి ఖిల్లాలో నడుస్తున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. 266 గ్రామపంచాయతీలో ఉండగా, అన్ని గ్రామాలలో ఉపాధి పనులు నడుస్తున్నాయన్నారు. ప్రస్తుతం 20 వేల మంది ఉపాధి కూలీలు పని చేస్తున్నారని ఆయన తెలిపారు. కొన్ని ప్రాంతాలలో ఉపాధి వేతనం తక్కువగా వస్తుందని, ఇక్కడ పనితీరు మెరుగుపరచాలని, వేతనాలు పెరిగేలా కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. ఉపాధి పని జరిగే ప్రదేశాలలో త్రాగునీరు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నారని , ఎండ తీవ్రత తగలకుండా చిన్న డేరాలు ఏర్పాటు చేయాలనీ, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ లో ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. పీడీ వెంట ఏపీడీ సత్యనారాయణ, టెక్నికల్ అసిస్టెంట్లు మల్కా అఖిలా, లింగాల సుప్రియ, ఫీల్డ్ అసిస్టెంట్ సందేవేన జ్యోతి పాల్గొన్నారు.

# మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి మంథని ఎస్ఐ రాణి వర్మ



**మంథని (ప్రశ్న న్యూస్)** మంథని మండల పరిధిలో ని మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతేనే దేశం అభివృద్ధి చెందుతుందని విద్యార్థులు బాగా చదువుకొని అన్ని రంగాలలో ముందుండాలని మంథని ఎస్ఐ రాణి వర్మ అన్నారు ఎక్లాస్ పూర్ ఉన్నత పాఠశాలలో



నిర్వహించిన బాలిక సాధికారత కార్యక్రమానికి అతిథిగా విచ్చేసి మాట్లాడారు విద్యార్థినిలకు డయల్ 100, ఫోక్సో చట్టం షీ టీం హ్యాక్ ఐ, బాల్య వివాహాలు మొదలైన అంశాలపై అవగాహన కల్పించారు. కెనరా బ్యాంకు ప్రతినిధి మాట్లాడుతూ విద్యార్థి దశను ఉండే పొదుపును అలవాటు చేసుకోవాలని సుకన్య సమృద్ధి యోజన లాంటి పథకాలను ఉపయోగించుకోవాలని రికరింగ్ డిపాజిట్ల ద్వారా పొదుపు చేయాలని సూచించారు. గ్రామీణ ఆరోగ్య కార్యకర్త స్వప్న మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత పౌష్టికాహారం పోషకాహార లోప వ్యాధుల పై విద్యార్థులందరూ స్నేహభావం ఐకమత్యం ఉన్నత చదువులు చదివితే సమాజంలో మంచి గౌరవం గుర్తింపు ఉంటుంది తల్లిదండ్రుల కలలను కూడా నెరవేర్చినవారు అవుతారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి వరలక్ష్మి జోష్ణ స్రవంతి తదితరులు పాల్గొన్నారు

## మంథని మార్కెట్ కమిటీ రేసులో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు

### కుడుదుల వెంకన్న



**మంథని( ప్రశ్న న్యూస్)** మంథని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గ్రామీణ ప్రాంతానికి చెందిన మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన ఓ కీలక నేత మంథని మార్కెట్ కమిటీ రేసులో ఉన్నట్టు సమాచారం గత శ్రీధర్ బాబు ఎన్నికల్లో నాటి నుంచి నేటి వరకు వరకు కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు శ్రీధర్ బాబు గెలుపుకు కృషి చేసిన వ్యక్తి బలమైన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కాబట్టి శ్రీధర్ బాబు అండదండలు కూడా ఆశించిన స్థాయిలో ఉండే అవకాశం ఉన్నది కాబట్టి గత కొద్ది రోజులలో మార్కెట్ కమిటీ ఇచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్టుగా సమాచారం పల్లెలలో ఇతని గురించి కాంగ్రెస్ శ్రేణులు రకరకాలుగా చర్చించుకుంటున్నారు

## సిరిపురంలో నిల్వచేసిన అక్రమ ఇసుక డంపు

### అక్రమ ఇసుక ట్రాక్టర్లకు కూడా అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు



**మంథని( ప్రశ్న న్యూస్ )** మంథని మండల పరిధిలోని సిరిపురం గ్రామపంచాయతీ లోని మంథని తహశీల్దార్ రాజయ్య ఆదేశాల ప్రకారం సిరిపురం బ్యారేజ్ రోడ్ లో అక్రమంగా గుర్తు తెలియని వ్యక్తులచే నిల్వ చేయబడిన సుమారు 25 ట్రాక్టర్ల ఇసుక ట్రిప్పుల డంపును సీజ్ చేసి గ్రామ పంచాయితీ కార్యాలయం సిరిపురం కు తరలించి గ్రామ కార్యదర్శి ఫయాజ్ కస్టడీకి నిమిత్తం



అప్పగించనైనది. ఇట్టి ఇసుక రక్షణ నిమిత్తం స్థానిక మంథని ఎస్ఐ కి కూడా ఇసుక డంపు సమాచారం తెలియ చేయనైనది అధికారులు ఇప్పటికైనా స్పందించి అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు మిట్ట మధ్యాహ్నం 1:30 నుంచి 4:00 గంటలవరకు మానేరు వాగు నుంచి అలాగే గోదావరి నది నుంచి వందల ట్రాక్టర్లు మంథని పురవీధుల గుండా అక్రమ ఇసుక రవాణా చేస్తుంటే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు రకరకాలుగా చర్చించుకుంటున్నారు

# మంథని మున్సిపల్ నూతన పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి శ్రీధర్ బాబు



**మంథని( ప్రశ్న న్యూస్ )** మంథని మున్సిపల్ అవిశ్వాస పర్వాన్ని విజయ వంతం చేసి, మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి ఎన్నికయిన చైర్మన్. వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్ల , సహకరించిన ఇతర నాయకులను రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అభినందించారు. హైదరాబాద్ ఆదర్శ నగర్ లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో శ్రీధర్



బాబు మంథని మున్సిపల్ నూతన చైర్మన్ పెంద్రు రమాదేవి వైస్ చైర్మన్ సీపతి బానయ్య లకు, సహకారం అందించిన కౌన్సిలర్ల కు,అవిశ్వాసం మొదటి నుండి చైర్మన్ ఎన్నిక వరకు కృషి చేసిన ఇనుముల సతీష్ కు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. నూతన పాలక వర్గం సహకారంతో రాబోయే రోజుల్లో మంథనిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని,మొన్నటి పార్లమెంట్ ఎన్నికల కోడ్ కు ఒకటి రెండు రోజుల ముందే మంథని పట్టణ అభివృద్ధి కోసం 22 కోట్ల రూపాయల నిధులు విడుదల కావడం జరిగిందని,ఎన్నికలు ముగిసిన అనంతరం పనులను యుద్ధ ప్రాతిపదికన చేసే విధంగా చైర్మన్,వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్స్ కృషి చేయాలని కోరారు.పట్టణ ప్రజలు కోరుకునే ఆదర్శ వంతమైన ,నీతిమంతమైన పరిపాలన అందిస్తామని, కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ట ను పెంచే విధంగా కొత్త పాలక వర్గం పరిపాలన. ఉండాలని కోరారు. సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబుకి మంథని మున్సిపల్ నూతన పాలక మండలి పూల బొకే ఇచ్చి శాలువాతో సత్కరించి,అవిశ్వాసం కు సంపూర్ణ మద్దతు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా అవిశ్వాసం నోటీసు నుండి మొన్నటి నూతన ఛైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక వరకు దాదాపు 50 రోజుల పాటు కష్టపడి పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మంథని మాజీ ఉపసర్పంచ్ ఇనుముల్ సతీష్ కు ,ముస్కుల లోకేందర్ రెడ్డి,సంతోష్ రెడ్డి ల సమక్షంలో ధన్యవాదాలు తెలిపి శాలువా తో ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమంలో బాబుతో పాటు మంథని మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమాదేవి,వైస్ చైర్మన్ సీపతి బానయ్య, కౌన్సిలర్స్ వేముల లక్ష్మి, కొట్టే పద్మ,నక్క నాగేంద్ర వి.కె.రవి, చొప్పకట్ల హనుమంతు,కుర్ర లింగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇనుముల సతీష్ ,గుండా పాపారావు, వేముల సమ్మయ్య,కొట్టే రమేష్,నక్క శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉచిత కంటి అద్దాల పంపిణీ



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** గతవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్న పేద ప్రజలకు ఈరోజు శేరిలింగంపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ ఇంచార్జ్ డాక్టర్ మాధవరెడ్డి చేతుల మీదుగా ఉచితంగా కంటి అద్దాల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఏఈ మల్లయ్య ను అభినందించిన ప్రజలు

### చెడిపోయిన ట్రాన్స్ఫార్మర్ వెంటనే స్పందించిన ఏ ఈ



**మంథని (ప్రశ్న న్యూస్ )** మంథని పట్టణంలోని తమ్మి చెరువు కట్ట వీధిలో గల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చెడిపోవడంతో వెంటనే స్పందించిన ఏ ఈ చిన్నాల మల్లయ్య దగ్గరుండి మరి రిపేర్ చేయించడం పై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎస్ ఎస్ 6 మంథని 100 కె వి ఏ 11 కెవి ఫ్యూజ్ 11 కె.వి సైడ్ ఫేస్ కాయిల్స్ పూర్తిగా పంచర్ అవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. డి టి ఆర్ ఫెయిల్ ట్రాన్స్ఫార్మర్ తీగలపై కోతి పడి ట్రాన్స్ఫార్మర్ బర్న్ కావటంతో ఆయిల్ లీకేజ్ వల్ల కాయిల్స్ మొత్తం కాలిపోయాయని ఏయ్ మల్లయ్య తెలిపారు. వినియోగదారుల ద్వారా సమాచారం అందుకున్న వెంటనే తమ సిబ్బందితో అక్కడికి చేరుకున్న ఉదయం 9 గంటల నుండి నాలుగు గంటల వరకు అక్కడే ఉండి బాగు చేయించడం పట్ల విద్యుత్ వినియోగదారులు సంతోషం వ్యక్తం చేశారు.

ట్రాన్స్ఫార్మర్ నుండి ఆయిల్ పూర్తిగా లీక్ కావడం మూలంగా ఈ పరిస్థితి ఏర్పడిందని ఏఈ తెలిపారు. చెడిపోయిన ట్రాన్స్ఫారం బదులు మరొక ట్రాన్స్ఫార్మర్ను తెచ్చి అక్కడ ఏర్పాటు చేయడం మూలంగా విద్యుత్ సరఫరా అంతరానికి తెరపడింది. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు లైన్మెన్ రమేష్ జూనియర్ లైన్మెన్లు శంకర్ రవి జగన్ సందీప్ లు ఏడు గంటలు కష్టపడి కొత్త ట్రాన్స్ఫార్మర్ బిగించారు.

# ఐదు నెలలుగా వేతనాలు అందక రోడ్డున పడ్డ కుటుంబాలు

**(మలక్ పేట్ ఏరియా ఆస్పత్రి కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల వెతలు)**



**మలక్ పేట్ ( ప్రశ్న న్యూస్)** ప్రభుత్వం మారినను కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల బ్రతుకులు మారలేదని మలక్ పేట్ ఏరియా ఆస్పత్రిలో పనిచేసే కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు తమ నిరసనను వ్యక్తం చేసారు. గత ఐదు నెలలుగా తమకు వేతనాలు అందడం లేదని దీంతో తెలగాణ కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ - ఏఐటీయూసీ ఆద్వర్యంలో భోజన విరామ సమయంలో ఐదు రోజుల పాటు ప్రతి రోజు గంట సమయం పాటు ఆందోళన కార్యక్రమాలలో పాల్గోని తమ నిరసనను వ్యక్తం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం నాడు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో భారీగా పాల్గోన్న కాంట్రాక్ట్ - అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు వెంటనే వేతనాలు చెల్లించాలనే నినాధాలతో తన నిరసనను వ్యక్తం చేసారు. ఈ సందర్బంగా పలువురు కాంట్రాక్ట్, పోరుగు సేవల ఉద్యోగులు మాట్లాడుతు రాష్ట్రంలో ప్రభుత్వం మారి కొత్త ప్రభుత్వ ఏర్పడడంతో తమ సమస్యలు పరిష్కారమై కష్టాలు గట్టెక్కుతాయని తమలో కొత్త ఆశలు చిగురించాయని, కాని కొత్త ప్రభుత్వం కూడా తమ సమస్యలను అటక్కెక్కించి కనీసం ఐదు నెలల నుండి వేతనాలు చెల్లించక శ్రమ దోపిడికి పాల్పడడం దురదృష్టకరమని వాపోయారు. చాలీచాలని, అరకొర జీతాలతో బ్రతుకులీడుస్తున్న తమకు ఐదు నెలలుగా జీతాలందకపోవడంతో సంసారాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేసారు.

ఐదు రోజులు భోజన విరామ సమయంలో గంట పాటు శాంతియుతంగా ప్రభుత్వానికి తమ నిరసన తెలపాలని ప్రణాళిక రూపొందించుకున్నామని ఆస్పత్రిలో పని చేసే శానిటరీ, పేషంట్ కేర్ సర్వీసెస్, సెక్యూరిటీ సిబ్బంది తెలిపారు. ఇప్పటికైన ప్రభుత్వం వెంటనే తమ సమస్యలపై స్పందించి తమకు రావల్సిన ఐదు నెలల వేతనాలను విడుదల చేసి తమ కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వానికి మొర పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో సుకన్య, సత్యమ్మ, కమలమ్మ, పద్మ, నవీన్, సాయి, సత్యనారాయణ, తదితరులు పాల్గోన్నారు.

## ఎస్ఎస్సీ బ్యాచ్ విద్యార్థులు బహుమతి బహుకరణ



**భీంగల్(ప్రశ్న న్యూస్)** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోనుగోపుల మండల్ భీంగల్ పాఠశాలలో చదివిన 2012-13 ఎస్ ఎస్ సి బ్యాచ్ విద్యార్థులు దాదాపు 43,000 రూపాయల విలువ గల జెబిఎల్ పార్టీ బాక్స్ సౌండ్ సిస్టం,8,300 రూపాయల 2 వైర్లెస్ జేబీఎల్ మౌత్ పీస్ లను పాఠశాలకు బహూకరించడం జరిగింది.తెలుగు అనిత మేడం, హిందీ చిదానంద రెడ్డి సర్ ల ప్రోత్సాహంతో తమ సహ విద్యార్థి, మిత్రుడు అయిన కీ.శే. ఇందపురం. దినేష్ జ్ఞాపకార్థం అతని మిత్ర బృందం ఈ సౌండ్ సిస్టంను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందాన్ని పాఠశాలకు వెళ్లి కలిసి ఇవ్వడం జరిగింది. ఇంత చిన్న వయసులో అంత డబ్బులు పెట్టి మిత్రుని జ్ఞాపకార్థం 51000 రూపాయల విలువ గల వస్తువుని పాఠశాలకు బహూకరించడం నిజంగా గొప్ప విషయమని, దినేష్ పట్ల మీకున్న అభిమానాన్ని ఇలా తెలియజేయటం సంతోషకరమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమం లో మిత్ర బృందం తరపున కొందరు మిత్రులు,ఉపాధ్యాయ బృందము పాల్గొన్నారు.

## అన్ని బిసి కులాల కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలి

## : బొల్లెపల్లి స్వామి గౌడ్.



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కోరిన బొల్లెపల్లి స్వామి గౌడ్.గౌడ కార్పొరేషన్ తో పాటు అన్ని బిసి కులాల కార్పొరేషనులు ఏర్పాటు చేయాలని మినిస్టర్ క్వార్టర్స్ లో బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని కోరిన బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లెపల్లి స్వామి గౌడ్. ఈ సందర్భంగా బొల్లెపల్లి స్వామి గౌడ్ మాట్లాడుతూ కల్లుగీత కార్పొరేషన్ కేవలం గౌడ కులావృత్తిదారులకు సంబంధించిన కార్పొరేషన్ మాత్రమే కానీ గౌడ కార్పొరేషన్ అనేది గౌడ కులం యొక్క సమగ్ర అభివృద్ధికి ఉపయోగపడే కార్పొరేషన్ అని మంత్రి పొన్నం ప్రభాకర్ కి బొల్లేపల్లి స్వామి గౌడ్ వివరించడం జరిగింది.
తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన గౌడ కులస్తులు సుమారుగా 50 లక్షల పైచిలుకు జనాభాను కలిగి ఉన్నారని గౌడ కులం యొక్క సమగ్ర అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటును అందించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ని బొల్లెపల్లి స్వామి గౌడ్ కోరారు. గౌడ కార్పొరేషన్ తో పాటు, అన్ని బీసీ కులాల కార్పొరేషనులు ఏర్పాటు చేసి బీసీ కులాల సమగ్ర అభివృద్ధికి తోడ్పాటును అందించాలని బీసీ సంక్షేమ శాఖ%ఽ% రవణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని బొల్లెపల్లి స్వామి గౌడ్ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పుట్ట పవన్, రాజశేఖర్, బద్రి, సంతోష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉష వ్యాఖ్యలు అర్థరహితం

**- బీఎస్పీ జిల్లా అధ్యక్షులు రాజనర్సయ్య**



**పెద్దపల్లి** జిల్లాలో బీఎస్పీ నాయకులు అందరు ఖాళీ అయ్యారని దాసరి ఉష చేసిన వాఖ్యాలు అర్ధరహితమని, ఆమె వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఇరికిల్ల రాజనర్సయ్య తెలిపారు. బీఎస్పీ జిల్లా కార్యాలయం లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీతో ప్రజల్లో గుర్తింపు పొందిన ఉష కన్నతల్లి లాంటి పార్టీపై అసత్య ప్రచారం చేయడం సరికాదన్నారు. పార్టీని మోసం చేసిన ఉషకు రాబోయె రోజుల్లో రాజకియ జివితం ఉండుదన్నారు. ఉష కోసం నిజాయితిగా బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు పనిచేసారని గుర్తు చేశారు. ఇకపై బీఎస్పీపై అసత్య ప్రచారం చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా అడ్వైజర్ పేగ నరేష్, ప్రధాన కార్యదర్శి మమిడిపల్లి కాంతయ్య, అర్గనైజింగ్ సెక్రటరి నక్క తిరుపతి, చిప్పకుర్తి శంకర్, జిల్లా మహిళ కో కన్వినర్ కెవల్ అనిత, పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షులు బోంకురి దుర్గయ్య, ఉపాధ్యక్షులు నర్ల గొపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్, పెద్దపల్లి టౌన్ అధ్యక్షులు రామిళ్ళ శారద, సుల్తానాబాద్ మండల అధ్యక్షులు, నాయకులు బొంకూరి సాగర్, కల్వల శ్రీను, బోంకురి అన్వేష్, గాజుల సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత సెల్ఫీ ఆత్మహత్య

**పామర్రు** పామర్రు ఎన్టీఆర్ కాలనీలో వివాహిత డి నాగలక్ష్మి ఉరిగేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలు చనిపోయే ముందు సెల్ఫీ వీడియో తీసుకుంది. నా చావుకు ఎవరు కారణం కాదు... డొక్కలో నొప్పిభరించలేకపోతున్నాను. హాస్పిటల్ కి నా భర్త అప్పటికే చాలా డబ్బులు ఖర్చు పెట్టారు. ఈరోజు తీసుకెళ్తామన్నారు.. కానీ నేను భరించలేకపోతున్నానని పేర్కొంది. భర్త పోలీసులకు ఫిర్యాదు చేసాడు. పోలీసులు సెక్షన్ 174 అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బండ్లగూడ జాగీర్ మునిసిపల్‌లో నెగ్గిన అవిశ్వాసం




**రంగారెడ్డి** రంగారెడ్డి జిల్లా బండ్లగూడ జాగీర్ మునిసిపల్ కార్పొరేషన్ లో మేయర్ మహేందర్ గౌడ్ పై అవిశ్వాస తీర్మానం నెగ్గింది. మేయర్ మహేందర్ గౌడ్ కు వ్యతిరేకంగా 16 మంది కోరం సభ్యులు చేతులు లేపారు. ఓడిపోతామని తెలిసి అవిశ్వాస తీర్మానానికి మేయర్ మహేందర్ గౌడ్ వర్గం హాజరు కాలేదు. మహేందర్ గౌడ్ టీఆర్ఎస్ కు రాజీనామా చేసి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరినా ఫలితం దక్కలేదు.

## మంత్రి కోమటిరెడ్డి చొరవతో సమ్మెను విరమించిన క్రషర్ యజమానులు

**హైదరాబాద్** క్రషర్ యజమానులు ఐదు రోజులుగా చేస్తున్న సమ్మెను విరమించి యధావిధిగా కంకర, ఇతర స్టోన్ మెటెరీయల్ ను సప్లై చేయాలని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తనను కలిసిన తెలంగాణ క్రషర్ అసోసియేషన్ కమిటీకి చెప్పారు మంత్రి నిబంజారాహిల్స్ లోని నివాసంలో తెలంగాణ క్రషర్ అసోసియేషన్ అధ్యక్షుడు కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కలిసి తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వేలాదిమందికి ఉపాధి కల్పిస్తున్న క్రషర్ రంగం ఫిట్ మెజర్ మెంట్, రాయల్టీ చెల్లింపుల సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని.. ఎప్పుడో చేసిన క్రషర్ గుంతలకు మెజర్ మెంట్ వేసి ఇప్పుడు రాయల్టీ చెల్లించాలని చెప్పడం వల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామని మంత్రికి తెలిపారు. అందులో ప్రభుత్వ పనులకు స్టోన్ సప్లై చేశామని, ప్రైవేటుకు చేశామని.. అయితే ప్రభుత్వ పనులకు కాంట్రక్టు బిల్లుల చెల్లింపు సమయంలో రాయల్టీ తీసుకుంటున్నారని.. ప్రైవేటు వాటికి ఎప్పటికప్పుడు తీసుకోవాలని తాము కోరుతున్నామని కానీ.. సంవత్సరాల తర్వాత ఇప్పుడు అన్నింటికి కలిపి మళ్లీ రాయల్టీ చెల్లించమని అధికారులు నోటీసులు జారీ చేస్తున్నారని. ఇది క్రషర్ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టేస్తుందని వారు మంత్రికి వివరించారు. క్రషర్ అసోసియేషన్ సమస్యలను తెలుసుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే జూన్ 3వ తారీకు తర్వాత తాను ముఖ్యమంత్రితో చర్చించి.. ఒక మినిస్టర్స్ కమిటీ వేయించి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని తెలిపారు. గత ప్రభుత్వం నోటీ మాట ద్వారా కాకుండా అధికారిక ఉత్తర్వులు ఇస్తే ఇప్పుడు ఈ సమస్య ఉత్పన్నమయ్యేదే కాదని ఆయన అన్నారు. తాను ముందుండి ఫిట్ మెజర్ మెంట్, రాయల్టీ సమస్యను పరిష్కరిస్తానని అప్పటి వరకు సమ్మెను విరమించుకోవాలని క్రషర్ అసోసియేషన్ కు సూచించారు. గత పదేండ్లుగా రోడ్ల నిర్మాణం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని.. దాదాపు రెండు వేల కోట్ల రూపాయల రాష్ట్ర రహదారుల నిర్మాణానికి టెండర్లు పూర్తయి పనులు అప్పగించామని.. మరోవైపు హైదరాబాద్ కు సూపర్ గేమ్ ఛేంజర్ గా రీజినల్ రింగ్ రోడ్డు రానుందని ఈ సమయంలో కంకర, ఇతర స్టోన్ మెటెరీయల్ సరఫరాను నిలివేస్తే రోడ్ల నిర్మాణంలో ఇబ్బందులు ఎదురవుతాయని.. ఆలస్యం జరిగితే సిమెంట్, స్టీల్ ధరలు పెరిగి ప్రతీ పనికి ఎస్టిమేషన్లు పెరిగే అవకాశం ఉందని.. తద్వారా ప్రభుత్వ ఖజానాకు అదనపు భారం పడుతుందని అన్నారు. వెంటనే సమ్మెను విరమించాలని తెలంగాణ క్రషర్ అసోసియేషన్ అధ్యక్షుడు కమలాకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు నందారెడ్డి, జనరల్ సెక్రటరీ కూనం శ్రీనివాస్ గౌడ్ లను ఆదేశించారు.మంత్రి చొరవకు ధన్యవాదాలు తెలిపిన అసోసియేషన్ ప్రతినిధులు.. తక్షణమే సమ్మె విరమిస్తున్నట్టు ప్రకటించారు.

# రేణిగుంటలో బాక్సుల కలకలం

**తిరుపతి** తిరుపతి జిల్లా, రేణిగుంట మండలం, గాజులమణ్యం సమీపంలోని రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద అనుమానాస్పదంగా 78 బాక్సులు పడిఉండటాన్ని స్థానికులు గుర్తించారు. కడప టూ చెన్నై వైపు వెళ్లే రైలు నుంచి కిందికి తోసినట్లు తెలుస్తోంది. పోలీసులు బాక్సులు ఉన్న స్థలానికి చేరుకున్నారు. ఇంతకీ ఆ బాక్సుల్లో ఏమీ ఉన్నదో తెలియాల్సి ఉంది.

## శ్రీకాళహస్తిలో తెదేపా గూటికి చేరిన 500 మంది గ్రామస్తులు

**తిరుపతి** తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి నియోజకవర్గం, తొట్టంబేడు మండలంలోని తాటిపర్తి గ్రామం నందు, తాటిపర్తి ,కలిపూడి, ఎంపిటిసి చెంచులక్ష్మి మరియు తాటిపర్తి సీనియర్ నాయకుడు శోభన్ నాయుడు ఆధ్వర్యంలో 500 మంది గ్రామస్తులు శ్రీకాళహస్తి నియోజకవర్గ తెదేపా అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి తల్లి బృందమ్మ మరియు సతీమణి రిషితా రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు, వీరిని రిషితా రెడ్డి బృందమ్మ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు.బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితరెడ్డి మాట్లాడుతూ..తమ మామగారైన మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో, శ్రీకాళహస్తి నియోజక వర్గం అనేక విధాలుగా అభివృద్ధి చెందిందని ,నేటి వైసిపి పరిపాలనలో అభివృద్ధి ఎక్కడ కానరావడం లేదని తమ మామగారు బోజ్జల గోపాలకృష్ణారెడ్డి, మరియు వారి తండ్రి తాత ముత్తాతలు దాదాపు 300 వందల సంవత్సరాలుగా శ్రీకాళహస్తి మండలంలోని ఉంటున్నారని గత పది సంవత్సరాల క్రితం వచ్చిన స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తాను లోకల్ వ్యక్తిని చెప్పుకోవడం హాస్యస్పదంగా ఉందని ప్రజలకు గుర్తు చేశారు. వైకాపా పరిపాలన అరాచకాలను అరికట్టాలంటే రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి గాను స్థానికంగా తన భర్త బొజ్జల సుధీర్ రెడ్డిని శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యేగాను గెలిపిస్తే అభివృద్ధి దిశగా ముందుకు. తీసుకుపోతూ ప్రజా హితమైన పరిపాలన కొనసాగిస్తారని రిషితా రెడ్డి తెలియజేశారు.

## పరీక్షకు వెళుతున్న సమయంలో రోడ్డు ప్రమాదం

**పదవ తరగతి విద్యార్థినికి గాయాలు**

**సికింద్రాబాద్** బోయిన్ పల్లి సెయింట్ పీటర్స్ పాఠశాల వద్ద ద్విచక్ర వాహనం పై వస్తూ అదుపుతప్పడంతో పదవ తరగతి విద్యార్థిని కొంద పడిపోయింది. సెయింట్ పీటర్స్ పాఠశాలలో 10వ తరగతి పరీక్ష రాసెందుకు వస్తున్న క్రమంలో ఘటన చోటు చేసుకుంది. కాలు కి తీవ్ర గాయాలు కావడంతో నడవలేని స్థితిలో విద్యార్థిని, అంబులెన్స్ లో ఆస్పత్రికి తరలించారు. పు

## లారీల్లో డిజిల్ దొంగల హల్ చల్

**మేడ్చల్** మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో డిజిల్ దొంగలు పడ్డారు. బుధవారం అర్ధరాత్రి మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని జాతీయ రహదారి పై హోండా షోరూం పక్కనే ఆగి ఉన్న 8 లారీలో డీజిల్ దొంగతనం చేశారు. లారీ డీజిల్ ట్యాంకర్ల ఉన్న మూతలను కత్తితో కోసేసి డీజిల్ దొంగతనానికి పాల్పడ్డారని బాధితుడు చెప్పాడు. దాదాపుగా రెండు లక్షల రూపాయల డీజిల్ చోరీ అయినట్లు బాధితుడు వివరించారు.

## ఫీజు కట్టలేదని బస్సులో కూర్చోబెట్టారు

**- ప్రైవేటు స్కూలు యాజమాన్యం దౌర్జన్యం**

**ఇబ్రహీంపట్నం:** ప్రైవేట్ పాఠశాలల ఫీజు దోపిడీ మితిమీరుతుంది. రంగా రెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం లోని ప్రియాంక హై స్కూల్ యాజమాన్యం తల్లిదండ్రులు ఫీజులు చెల్లించడం లేదంటూ విద్యార్థులపై తమ ప్రతాపం చూపెడుతుంది. ఉదయం మంచాల మండలం, యాచారం మండలంలోని పలు గ్రామాల నుండి ఉదయం విద్యార్థులకు పాఠశాలకు అని తీసుకువచ్చిన యాజమాన్యం, పాఠశాలకు దూరంగా మండే ఎండలో పాఠశాల బస్సుల పార్కింగ్ లో ఉన్న బస్సుల్లో ఉదయం నుండి కూర్చోబెట్టి దండిస్తున్నారు. ఫీజు కట్టని విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు మీడియాకు తెలియడంతో వీడియోలు చిత్రీకరిస్తుండగా విద్యార్థులను పాఠశాలలోకి మరల పంపించేశారు. ఫీజు చెల్లిస్తామని చెప్పినా వినకుండా విద్యార్థులను ఎండలో కూర్చోబెట్టారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై మండల విద్యాధికారి ని సంప్రదించేందుకు యత్నించగా వారెవరు స్పందించలేదు. ఏది ఏమైనప్పటికి ఫీజుల దోపిడీకి పాల్పడుతూ, విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆ పాఠశాలలపై పర్యవేక్షణ కరువైందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## దోమల బారి నుండి కాపాడండి



**రామడుగు** కరీంనగర్ జిల్లా రామడుగు మండల కేంద్రంలోని బిఎస్ఎన్ఎల్ టవర్ నుండి తాళ్లలోకి వెళ్లే రహదారి వైపు ఉన్న కాలనీ లోని మురికి కాలువలు గత మూడు సంవత్సరాల నుండి శుభ్రం చేయడం లేదని దుర్గంధం వెరిజల్లు తున్నదని దోమల బెడద ఎక్కువగా ఉందని దోమలతో మలేరియా జ్వరాలు వస్తున్నాయని కాలనీవాసులు మేమే మురికి కాలువలను శుభ్రం చేసుకుంటున్నామని స్థానిక కాలనీవాసులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గత వారం రోజుల క్రితం నిర్మించిన సీసీ రోడ్డు నిర్మాణంలో మురికి కాలువ నీరు వెళ్లేందుకు సీసీ రోడ్డు మధ్యలో కనీసం కాలువ నిర్మాణం చేయకుండా అలాగే ఉంచడంతో పాటు మూడు సంవత్సరాల నుండి మురికి కాలువలను శుభ్రం చేయకపోవడంతో మురికి నీరు నిల్వ ఉండడం వల్ల దుర్గంధం వెదజల్లుతుందని దోమలకు అవాసంగా ఉన్నదని కాలనీవాసులు తెలిపారు. కనీసం ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మురికి కాలువలను శుభ్రం చేయించి మురుగునీరు నిల్వ ఉండకుండా పైపును తొలగించి మురికి కాలువ నిర్మాణం చేపట్టారని కాలనీవాసులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# ఫారిన్ కోసం... కిడ్నాప్ నాటకం

**జైపూర్ :** ఫారిన్ వెళ్లేందుకు కిడ్నాప్ నాటకమాడి తల్లిదండ్రుల్ని టెన్షన్ పెట్టింది ఓ 21 ఏళ్ల యువతి. తనను ఎవరో కిడ్నాప్ చేశారని రూ.30 లక్షలు డిమాండ్ చేస్తున్నారని చెప్పింది. కంగారుపడిన తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు.

కూపీ అంతా లాగితే ఆ అమ్మాయి నాటకం ఆడిందని తేలింది. రాజస్థాన్‌లోని కోటాలో జరిగిందీ ఘటన. ఇంకా ఆ యువతి ఆచూకీ దొరకలేదు. రాజస్థాన్‌లోని కోటాలో ఔఇఖ కోచింగ్ కోసం కావ్యని పంపారు. అక్కడే హాస్టల్‌లో చేర్చారు తల్లిదండ్రులు. ఆ హాస్టల్‌లో మొత్తం ఏడాదిలో కేవలం మూడు రోజులు మాత్రమే ఉందని తెలిసింది. ఈ మధ్యలో ఎక్కడా అనుమానం రాకుండా తరచూ ఫొటోలు, వీడియోలు పంపింది కావ్య. హాస్టల్‌లోనే ఉన్నట్టుగా నమ్మించింది. పేరెంట్స్ కూడా పెద్దగా ఆలోచించలేదు. అమ్మాయి బానే ఉంటోందని అనుకున్నారు. అయితే ఉన్నట్టుండి ఓ వ్యక్తి వాళ్లకి కాల్ చేసి అమ్మాయిని కిడ్నాప్ చేసినట్టు చెప్పాడు. రూ.30 లక్షలు ఇస్తేనే వదిలిపెడతామని డిమాండ్ చేశాడు. అంతే కాదు. ఆమెని కుర్చీలో కూర్చోబెట్టి తాళ్లతో కట్టేసిన ఫొటోలు, వీడియోలు పంపాడు. వెంటనే కావ్య తండ్రి పోలీస్ స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేశాడు. తన కూతురుని ఎవరో కిడ్నాప్ చేశారని చెప్పాడు. ఈ ఘటనపై విచారణ చేపట్టిన పోలీసులు చివరిసారిగా కావ్య ఇండోర్‌లో ఉన్నట్టు గుర్తించారు.

ఆ తరవాత పూర్తి స్థాయిలో విచారించగా ఆమె కోటాలోని హాస్పిటల్‌లో మూడు రోజులు ఉన్నట్టు తెలిసింది. ఆ తరవాత అక్కడి నుంచి ఇండోర్‌కి వెళ్లి అక్కడే ఇద్దరు అబ్బాయిలతో కలిసి ఉంటోందని తేలింది. కానీ తాను ఇంకా హాస్టల్‌లో ఉంటున్నట్టు తల్లిదండ్రుల్ని నమ్మించిందని పోలీసులు వెల్లడించారు. రోజూ టెస్ట్‌లు రాస్తున్నట్టు మెసేజ్‌లు కూడా పంపేది. ఇదంతా తెలిసి తల్లిదండ్రులు షాక్ అయ్యారు. కావ్య ఫ్రెండ్స్‌ని విచారించగా తాను ఎప్పటి నుంచో విదేశాలకు వెళ్లిపోవాలని అనుకుంటోందని చెప్పారు. అప్పటి నుంచి డబ్బు కోసం ఎదురు చూస్తోందని, ఇందుకోసమే ఈ కిడ్నాప్ డ్రామా ఆడినట్టు అసలు నిజం చెప్పారు.

కామన్ ఫ్రెండ్ రూమ్‌లో కావాలనే ఇలా కుర్చీలో కూర్చోబెట్టి తాళ్లతో కట్టేసి ఫొటోలు పంపినట్టు పోలీసులకు వెల్లడించారు. అయితే...అసలు కావ్య కోచింగ్ సెంటర్‌లో చేరనే లేదని తెలిసింది. ఎక్కడా అడ్మిషన్ తీసుకోలేదని పోలీసుల విచారణలో వెల్లడైంది. ప్రస్తుతానికి కావ్య కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఆమె దొరికితే కానీ పూర్తి వివరాలు చెప్పలేమని అంటున్నారు. సమీపంలోని పోలీస్ స్టేషన్‌లకీ ఈ వివరాలు అందించారు.

ప్రజాప్రశ్న



## విపక్షాలకు అధికారం ఇస్తే
# ప్రజలు మళ్లీ మోసపోతారు

**విశాఖపట్నం** విశాఖపట్నం ఎండాడ వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి మాట్లాడారు. రాబోయే రోజుల్లో ఎన్నికలకు ప్రజలు సిద్ధం కావాలి. మా పార్టీ తరుపున ఇప్పటికే అభ్యర్థులను కూడా ప్రకటించడం జరిగింది. మే 13 వరకు ప్రచారం ఎలా నిర్వహించాలని కార్పొరేట్లతో సమావేశం నిర్వహించాం. కార్పొరేటర్ల తో సమావేశం నిర్వహించాం. ఇప్పటికే కొన్ని ప్రాంతాలలో గ్రౌండ్ రిపోర్ట్ ను తెప్పించం. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మళ్ళీ నిర్వహించాలని నిర్ణయించాం. 2014 ఎన్నికల్లో బీజేపీ టీడీపీ జనసేన ఎన్ని హామీలు ఇచ్చి ఎలా మోసం చేశారో అందరికీ తెలుసు. మళ్ళీ వాళ్ళు కలిసి వస్తున్నారు... మళ్ళీ వాళ్ళు ఇచ్చే హామీలు తో మోసపోవద్దు. వాళ్లకు పొరపాటున అధికారం ఇస్తే మళ్ళీ ప్రజలు మోసపోతారు. వారాహి పై పవన్ ఎన్నిసార్లు ఎక్కరు... ఎన్నిసార్లు దింపారు. వాళ్లకు ఓటు అడిగే హక్కు లేక మోడీ ని దింపారని అన్నారు.

## అంబెడ్కర్ జయంతిని విజయవంతం చేయాలి

**- పూలే,అంబేడ్కర్ సేవా రత్న అవార్డులు పంపిణీ**

**- అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్**

**కాళేశ్వరం :** భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబెడ్కర్ 133వ జయంతి పురస్కరించుకుని అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్ 542 ఆధ్వర్యంలో ఏప్రిల్ 14న అంబెడ్కర్ జయంతి రోజున మహనీయుల ఆశయ సాధనలో కృషి చేస్తున్న వారిని గుర్తించి పూలే-అంబెడ్కర్ సేవా రత్న అవార్డులు ఇవ్వడం జరుగుతుందని అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ జాతీయ అధ్యక్షురాలు వేముల జ్యోతి, వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్ తెలిపారు.గురువారం మల్హర్ మండలంలోని కొయ్యూర్ ప్రెస్ క్లబ్ లో అంబెడ్కర్ జయంతి ఉత్సవాల,పూలే,అంబెడ్కర్ సేవా రత్న అవార్డుల ఆహ్వాన కరపత్రాలను సొసైటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా లింగమల్ల మాట్లాడుతూ మెరుగైన సమాజ నిర్మాణం కోసం,మహనీయుల ఆశయ సాధన కోసం సొసైటీలో ఉన్న వనరుల మేరకు మహనీయుల జయంతి,వర్ధంతి వేడుకలు నిర్వహిస్తూ, వారి జీవిత చరిత్ర గ్రంథాలు పేద విద్యార్థులకు అందిస్తూ విద్య ఆర్థిక పరంగా ఆదుకోవడం,సామాజికంగా సేవలందించే వారిని ఘనంగా సన్మానించి,అవార్డులు ఉచితంగా అందజేయడమే సొసైటీ లక్ష్యమన్నారు.ఈ జయంతి ఉత్సావాల్లో సొసైటీ సభ్యులు, అంబెడ్కర్ వాదులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు,అంబెడ్కర్ విద్యార్థి సంఘాలు, కుల,మత, వర్గ, తేడా లేకుండా సంబడ వర్గం ఈ జయంతి ఉత్సవాలకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఏవైయు కాళేశ్వరం జోనల్ అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్,ఏడబ్ల్యుయు జిల్లా అధ్యక్షురాలు,ఏవైయు జిల్లా ఉపాధ్యక్షుడు కేశారపు సురేందర్,ఏఏప్ యు జిల్లా ఉపాధ్యక్షుడు కొండ్ర సారయ్య,ఏడబ్ల్యు కాటారం సబ్ డివిజన్ అధ్యక్షురాలు కొండూరి మమత, మండల ఉపాధ్యక్షురాలు ఎడ్ల పొసక్క,ఏవైయు జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్,కాటారం ఏవైయు కాటారం అధ్యక్షుడు వెల్పేల మహేందర్,కార్యకర్త బిర్నేని అఖిల్ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

**కాళేశ్వరం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 10 పదవ తరగతి పరీక్షా కేంద్రాలలో పరీక్షలు ప్రశాంతంగా పకడ్బందీగా నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ రామ్ కుమార్ తెలియజేశారు. జిల్లావ్యాప్తంగా ఆంగ్లం పరీక్షకు 3,544 మంది విద్యార్థులకు పరీక్షకు దరఖాస్తు చేసుకోగా 3529 మంది విద్యార్థులు హాజరైనట్లు 15 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆయన తెలియజేశారు. అన్ని పరీక్షా కేంద్రాలలో వైద్య సౌకర్యం, నిరంతర విద్యుత్ సరఫరా అయ్యేటట్లు, పోలీసు వారి సహకారంతో ప్రతి పరీక్షా కేంద్ర వద్ద 144 సెక్షన్ విధించి బందోబస్తు నిర్వహించినట్లు మునిసిపల్, గ్రామపంచాయతీ వారి సహకారంతో పారిశుద్ధ్య పనులు చేయించినట్లు, విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకొనటానికి వివిధ ప్రదేశాల నుంచి బస్సులు సౌకర్యమువంతంగా ఉండేవిధంగా చర్యలు చేపట్టినట్లు ఆయన తెలియజేశారు. జిల్లా కలెక్టర్ గారి ఆదేశంతో పరీక్ష కేంద్రాలలో పరీక్షలలో విధులు నిర్వర్తించుచున్న వ్యక్తులు ఎవరు సెల్ఫోన్ వాడకుండా నిషేధించి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించినట్లు తెలిపారు. అడిషనల్ కలెక్టర్ కె వెంకటేశ్వర్లు ఆశ్రమ పాఠశాల మరియు సింగరేణి పాఠశాలను సందర్శించినట్లు తెలియజేశారు. సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కిరణ్ కరే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, భూపాలపల్లి మరియు ఆశ్రమ పాఠశాలను అలాగే అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపాలపల్లి పరీక్షా కేంద్రాన్ని సందర్శించినట్లు తెలిపారు. మూడు సెంటర్లను ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మందల రవీందర్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రామ్ కుమార్ ఘనపురం ఆదర్శ పాఠశాలను మరియు రేగొండ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. 2 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 8 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసినట్లు వారు తెలిపారు.రాష్ట్ర స్థాయి పరిశీలకులు పి. రాజీవ్ జాయింట్ డైరెక్టర్ సమగ్ర శిక్ష హైదరాబాద్ ఆకస్మిక సందర్శనలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం, మహదేవ్పూర్ మండలాల్లోని ఐదు సెంటర్లను సందర్శించి పరీక్షల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారని డీఈఓ తెలిపారు. ఎఎంఒ కే. లక్ష్మణ్ పాల్గొన్నారు.

## నూతన మున్సిపల్ చైర్ పర్సన్‌కు సన్మానం

**జగిత్యాల:** జిల్లా కేంద్రంలోని సాయిబాబా మందిరంలో మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి-లక్ష్మణ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటీవలే నూతనంగా మున్సిపల్ చైర్ పర్సన్ గా నియామకమైన సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు అడువాల -జ్యోతి లక్ష్మణ్ ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ చుక్క నవీన్, సాయిబాబా మందిరం చైర్మన్ బల్మూరి సతీష్ కుమార్, నాగుల కిషన్ గౌడ్, వైస్ చైర్మన్ మారాకైలాసం, కోశాధికారి రాంకిషన్ రావు, కంచి కిషన్, కడాలి రామకృష్ణ, తౌటు రామచంద్రం, అడువాల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## మళ్లీ జగనన్నను గెలిపించుకుందాం

**ఎమ్మిగనూరు** గురువారం నాడు ఎమ్మిగనూరు వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక 18 వార్డ్ లో ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్ళి జగనన్న పాలన గురించి వివరిస్తూ ఈలాంటి మంచి సంక్షేమ పాలన మనకి కావాలి అంటే మళ్ళీ జగనన్నే మనకు ముఖ్యమంత్రి అవ్వాలని మళ్ళీ మనం జగనన్నను గెలిపించుకుందామని తెలియజేశారు.ఇందులో భాగంగా జగనన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు సమానమైన పరిపాలన అందిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 18 వార్డు కౌన్సిలర్ బి. రంగమ్మ వార్డ్ ఇంచార్జి సోమేష్, పట్టణ అధ్యక్షులు బుట్టా రంగయ్య,పట్టణ అధికార ప్రతినిధి సునీల్ కుమార్,రియాజ్,మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ అబ్రార్, కౌన్సిలర్లు రాజారత్నం,ఇషాక్, ఆమానుల్లా, వహిద్,ఇన్చార్జు వీరేంద్ర, ప్రతాపరెడ్డి, విశ్వనాథ రమేష్, కోటకొండ నరసింహులు, విశ్వనాథ్,రామంజి రెడ్డి, చంద్రశేఖర్, నాయకులు ,మాచాని రఘు ,డీలర్ మధు,గట్టు ఖజా, జి యమ్ బాషా, రజాక్,బుట్టా యూత్ నాయకులు ఫయాజ్, ఉబేద్,నాసీర్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర సాయుధ బలగాలతో కవాతు



**బేతంచర్ల** సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి,ఆదేశాల మేరకు డోన్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి,సూచనల మేరకు సీఐ ప్రియతమ్ రెడ్డి,ఎస్సై శివ శంకర్ నాయక్,ఆధ్వర్యంలో గురువారం కేంద్ర సాయుధ బలగాలు

పోలీస్ సిబ్బందితో పట్టణంలోని ప్రధాన రహదారులు,అంగళ్ళ బజారు,కోటపేట, అమ్మవారిశాల,సత్రం,కొత్త బస్టాండ్,సబ్ రిజిస్టర్ ఆఫీస్,శ్రీనగర్ కాలనీ,ల వీధుల గుండా పోలీసులు కవాతు నిర్వహించారు.పట్టణంలో గ్రామాలలో శాంతియుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.పోలీస్ సిబ్బంది ఉన్నారు

# నగదు స్వాధీనం

**విజయవాడ** విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ భాను నగర్ జంక్షన్ వద్ద సుమారు 12 లక్షల రూపాయల నగదును ఎన్నికల అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల అధికారిని లత తెలిపిన వివరాలు ప్రకారం బ్యాంకు పత్రాలను పరిశీలించిన అనంతరం కొంత నగదుకు సరియైన పత్రాలు లేకపోవడంతో నగుదును సీజ్ చేసి ఐటి అధికారులకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనల మేరకు కేవలం ఒక మనిషి 50 వేల రూపాయలు లోపే తీసుకువెళ్లాలని సూచించారు

## అభ్యర్థులకు టీడీపీ వర్క్ షాప్

**విజయవాడ :** తెలుగుదేశం పార్టీ లోక్‌సభ, శాసనసభ అభ్యర్థులకు ఈ నెల 23న విజయవాడలో ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహిస్తోంది. ఏ1 కన్వెన్షన్ సెంటర్‌లో జరిగే ఈ కార్యక్రమానికి పార్టీ అధినేత చంద్రబాబు హాజరవుతారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్యక్రమం జరుగుతుంది. అభ్యర్థులతో పాటు ప్రతి నియోజకవర్గానికి సంబంధించి వారు ఇప్పటికే నియమించుకున్న అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్, పొలిటికల్ మేనేజర్, మీడియా మేనేజర్, సోషల్ మీడియా మేనేజర్లను వర్క్ షాప్‌నకు పిలిచారు. టీడీపీ అభ్యర్థులు ఒక్కొకరు నలుగురు మేనేజర్లను ఏర్పాటు చేసుకోవాలని అధిష్టానం ఇప్పటికే సూచించింది. అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్, పొలిటికల్ మేనేజర్, మీడియా మేనేజర్, సోషల్ మీడియా మేనేజర్లను ఏర్పాటు చేసుకోవాలని నిరంతరం వారి నుంచి పార్టీ కార్యాలయం ఫీడ్ బ్యాక్ తీసుకుంటుందని గతంలోనే చంద్రబాబు స్పష్టం చేశారు. ఆయన ఆదేశాల మేరకు వారందర్నీ నియమించుకున్నారు అభ్యర్థులు. ఇప్పుడు అభ్యర్థుల్ని వారి మేనేజర్లందర్నీ వర్క్ షాప్ కి పిలుస్తున్నారు. రాబోయే 2 నెలల ఎన్నికల కార్యాచరణ, పోల్ మేనేజ్‌మెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ వర్క్‌షాప్‌లో వారికి అవగాహన కల్పిస్తారని తెలుస్తోందిఇటీవలి కాలంలో రాజకీయ ప్రచార శైలి మారిపోయింది. వైసీపీ అభ్యర్థులకు సంబంధించిన ప్రతీ విషయం ఐ ప్యాక్ బృందం చూసుకుంటూ ఉంటుంది. తెలుగుదేశం పార్టీకి స్ట్రాటజిస్ట్ ఉన్నప్పటికీ అభ్యర్థులపై పూర్తి స్థాయి పెత్తనం ఇవ్వలేదు. నియోజకవర్గాల పరిస్థితుల్ని బట్టి వారే నియమించుకోవాలని ఆదేశించారు. ఈ క్రమంలో.. అలా నియమించుకున్న వారందరికీ టీడీపీ హైకమాండ్ శిక్షణ ఇస్తోంది. లోక్‌సభ అభ్యర్థులతో పాటు, 16 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థుల్ని ప్రకటించాల్సి ఉంది. ఆ జాబితాల్ని గురు లేదా శు క్రవారాల్లో ప్రకటించనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. చంద్రబాబు ఈ నెల 24, 25 తేదీల్లో కుప్పం నియోజకవర్గంలో పర్యటిస్తారు. 26 నుంచి 'ప్రజాగళం' పేరుతో చిత్తూరు లోక్‌సభ స్థానం నుంచి ఎన్నికల ప్రచార యాత్ర ప్రారంభిస్తారు. రోజుకో లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో పర్యటన ఉంటుంది. ఉదయం ఒక శాసనసభ నియోజకవర్గంలో 10 వేల మందితో ప్రజాగళం సభ జరుగుతుంది. మధ్యాహ్నం 4.30 గంటలకు ఒక నియోజకవర్గంలో, రాత్రి 7.30కు మరో నియోజకవర్గంలో రోడ్డుషో నిర్వహిస్తారు. 26 నుంచి సుమారు 20 రోజులపాటు ఎన్నికల ప్రచారం కొనసాగిస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి.

## ఆ రైతులకు ఎకరానికి
# రూ. 10 వేలు ఆర్థిక సాయం

ఇటీవల కురిసిన అకాల వర్షానికి పంటలు దెబ్బతిని రైతన్నలు నష్టపోయారు. నష్టం జరిగిన రైతులందరికీ పరిహారం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. రైతులు ఎవరు కూడా నిరాశ నిస్పృహలకు గురికావద్దు. పంట నష్టంపై సర్వే చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రైతన్నల ఆత్మస్థైర్యం దెబ్బతినొద్దని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. అందుకే పంట నష్టం జరిగిన రైతులకు ఎకరానికి రూ. 10 వేలు ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రైతుల సంక్షేమం కోసం పంటల బీమా పథకాన్ని పునరుద్ధరిస్తున్నామని' మంత్రి జూపల్లి కృష్ణారావు వివరించారు.

# కాంగ్రెస్‌లో చేరిన విఠల్ రెడ్డి

**హైదరాబాద్ :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ కు షాక్ తగిలింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ నేతలంతా వరుసకట్టి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ చేరగా, గురువారం ముథోల్ మాజీ ఎమ్మెల్యే గడ్డిగారి విఠల్ రేడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో మంత్రి సీతక్క విఠల్ రెడ్డిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. 2014 లో కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన విఠల్ రెడ్డి.. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ లో చేరారు. ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరతారనే ప్రచారం ఎన్నో రోజులుగా సాగుతోంది. మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, విఠల్ రెడ్డి ఇద్దరూ కలిసి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటారనే ప్రచారం జరుగుతోంది. అయితే ఇంద్రకరణ్ రెడ్డి రాకను వ్యతిరేకిస్తూ అక్కడి కాంగ్రెస్ నేతలు ఆందోళనలు నిర్వహించారు. దీంతో ఇంద్రకరణ్ రెడ్డి కంటే ముందు విఠల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇదే తరహాలో మరికొంతమంది బీఅర్ఎస్ నేతలు సైతం కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలుస్తోంది. పార్లమెంటు ఎన్నికలవేళ నేతలు ఒక్కొక్కరుగా బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతుండడంతో జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతోంది. దీని ప్రభావం ఎన్నికలపై పడే అవకాశం ఉందంటున్నారు రాజకీయ విశ్లేషకులు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బిఆర్ఎస్ లో ఉన్న నేతలు ఇలా ఒక్కొక్కరుగా పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో కాంగ్రెస్ పార్టీలో ఉన్న సీనియర్ నేతలు సైతం కంగు తింటున్నారు. పార్టీలో మళ్లీ తమకు ముందు దిక్కు ఉంటుందో ఉండదోనని గుస గుసలు మాట్లాడుకుంటూ ఆందోళన చెందుతున్నారు. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ కాళీ అవుతున్నట్టు అర్థమవుతోంది. వాస్తవానికి గత ఎన్నికల కంటే ముందు వరకు బీఆర్ఎస్ కు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కంచుకోటగా ఉండేది. ఈ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలే అధికంగా ఉండేవారు. కానీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న, నిర్మల్ ఎమ్మెల్యే ఇంద్రకరణ్ రెడ్డి ఓడిపోయారు. బోథ్, ఖానాపూర్ ఎమ్మెల్యేలకు పార్టీ టిక్కెట్ ఇవ్వలేదు. దీంతో వారిద్దరూ వేరే పార్టీలో చేరారు. దీంతో ఈ జిల్లాలో బీఆర్ఎస్ కు గడ్డు పరిస్థితులు ఏర్పడ్డాయి. వారం రోజుల కిందట ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంపై కేసీఆర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి కూడా ఇంద్రకరణ్ రెడ్డి, విఠల్ రెడ్డి హాజరు కాలేదు. మాజీ మంత్రులు జోగు రామన్న, వేణుగోపాలాచారి, ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, అనిల్ జాదవ్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, పార్టీ సీనియర్ నాయకులు మాత్రమే పాల్గొన్నారు. పార్టీ నేతలు వీడినా కొద్దిగా కష్టపడితే గెలుపు బీఆర్ఎస్‌దేనని.. కేసీఆర్ వారికి సర్ది చెప్పారు. ఆత్రం సక్కును అభ్యర్థిగా ఖరారు చేశారు.

## హై కమాండ్ ఎక్కడ చెబితే అక్కడి నుంచే

**విజయవాడ :** ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల కడప జిల్లా కాంగ్రెస్ నేతలతో భేటీ అయ్యారు. షర్మిల కడప ఎంపీగా ఎన్నికల బరిలో దిగుతారని కొద్ది రోజులుగా ప్రచారం జరుగుతోంది. దీంతో ఈ భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ భేటీ అనంతరం షర్మిల పలు కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆదేశిస్తే ఎవరైనా ఎక్కడైనా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని, తాను అయినా ఇతర ముఖ్య నాయకులు అయినా ఆదేశాలు పాటించాలని, అధిష్టానం ఆదేశిస్తే ఎవరైనా పోటీకి సిద్ధపడాలని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ నేతల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అందరూ షర్మిల కడప నుంచి పోటీ చేయాలని కోరారు. రాష్ట్రంలో సమస్యలపై సమాధానం చెప్పాలని సజ్జలకు కౌంటర్ ఇచ్చారు. మా కలలు పక్కన పెట్టి, మీరు ఏ కళలు కంటున్నారో చూడండంటూ పరోక్షంగా సీఎం జగన్ పై విమర్శలు చేశారు. ఎట్టి పరిస్థితిలో విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ కానివ్వమని, కడప ఎంపీగా ఉండి కూడా కడప స్టీల్ ప్లాంట్ పై ఎందుకు పోరాటం చేయలేదని ఎంపీ అవినాష్ రెడ్డిని ప్రశ్నించారు. షర్మిల ఇప్పటి వరకూ ఎన్నికల్లో ప్రచారం చేయడం తప్ప ప్రత్యక్ష ఎన్నికల్లో పాలుపంచుకోలేదు. అయితే పీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టాక రాష్ట్ర కాంగ్రెస్ శ్రేణులు, నేతల్లో నూతనోత్సాహం నెలకొందని.. ఎన్నికల్లో ఆమె పోటీ చేస్తే పార్టీ పునరుజ్జీవానికి దోహదపడుతుందని సీనియర్ నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఇదే విషయాన్ని ఏఐసీసీ పెద్దల దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల ముంబైలో 'భారత్ జోడో న్యాయ్ యాత్ర' సందర్భంగా కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ.. కడప నుంచి లోక్‌సభకు పోటీచేయాలని షర్మిలకు సూచించారు. నాటి నుంచి దీనిపై ఆమె కసరత్తు చేస్తున్నారని పీసీసీ వర్గాలు చెబుతున్నాయి. కడప నుంచి షర్మిల బరిలోకి దిగితే.. రాష్ట్ర రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కుతాయని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. మిగిలిన రాజకీయ పార్టీల పరిస్థితి ఎలా ఉన్నా..వైసీపీ అభ్యర్థి అవినాష్ రెడ్డికి ఇబ్బందులు తప్పవనిభావిస్తున్నారు. ప్రతి రోజూ జగన్ పాలనను తూర్పారబట్టడంతోపాటు.. చిన్నాన్న, మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యను ప్రస్తావిస్తుంటే దాని ప్రభావం ప్రజలపై తీవ్రంగానే ఉంటుందని భావిస్తున్నారు. అయితే కడప నుంచి వైఎస్ వివేకానందరెడ్డి భార్య సౌభాగ్యమ్మ లేదా కుమార్తె సునీత ఇండిపెండెంట్ గా పోటీ చేసే ఆలోచనలో ఉందన్న ప్రచారం జరుగుతోంది. ఇటీవల వివేకా వర్ధంతి సందర్భంగా రాజకీయ ప్రకటన చేస్తారని అనుకున్నా చేయలేదు. ప్రజా తీర్పు కావాలని అడుగుతున్నారు. ఈ క్రమంలో షర్మిల పోటీ చేస్తే.. సునీత కూడా ఆమెకు మద్దతుగా ప్రచారం చేసే అవకాశం ఉంది.

## కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు
# మాదిగలు ఓటు వేయవద్దు

**హైదరాబాద్** పార్లమెంట్ ఎన్నికల్లో రాజకీయ పార్టీ లు మాదిగల పట్ల నిర్లక్ష్యం గా వ్యవరిస్తున్నాయని ఎమ్మార్పిఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. తెలంగాణ లో షెడ్యూల్ కులాల జనాభ లో 75 శాతం మాదిగలే. కాంగ్రెస్, బీఆర్ఎస్ మాదిగలకు సీట్లు కేటాయించడం లో అన్యాయం చేసింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ లో మాదిగలకు భవిష్యత్తు లేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కు మాదిగలు ఓట్లు వేయవద్దు. వర్గీకరణ కోణం లో చూసిన, రాజకీయ ప్రాధాన్యత విషయం లో చూసినా, మాదిగల సంక్షేమం విషయంలో చూసినా కాంగ్రెస్, బీఆర్ఎస్ మాదిగలకు 30 ఏళ్లుగా అన్యాయం చేస్తున్నాయని అన్నారు. తెలంగాణ లో షెడ్యూల్ కులాలకు 3 పార్లమెంట్ నియోజకవర్గాలు. జనాభా ప్రకారం మాదిగలకు రెండు ఎంపీ సీటు ఇవ్వాలి. కాంగ్రెస్ లో మాలల కుటుంబం అయిన వెంకట స్వామి కుటుంబంకు , మల్లు రవి కుటుంబం కే ప్రాధాన్యత ఉంది. కాంగ్రెస్ లో మాలలకు మొదటి స్థానం.మాదిగలకు రెండో స్థానం. కాంగ్రెస్ అ అధ్యక్షులు ఖర్గే మాల డిప్యూటీ సీఎం మాల, స్పీకర్ మాల, మల్లు రవి ఢిల్లీ లో అధికార ప్రతినిధి మాల. కాంగ్రెస్ లో మల్లు అనంతరాములు కుటుంబం, జి .వెంకట స్వామి కుటుంబం కే ప్రాధాన్యత. కాంగ్రెస్ లో వివేక్, వినోద్ ఎమ్మెల్యే లు మాల. మళ్ళీ వంశీ మాల కు ఎంపీ సీటు. తెలంగాణ లో రెడ్ల రాజ్యం, మాలల రాజ్యం నడుస్తుంది. మాదిగలను అణచివేస్తారా ?
బీఆర్ఎస్ ప్రభుత్వం లో మాదిగ లకు చోటు లేదు. 1 శాతం జనాభ లేని వెలమ లు నలుగురు మంత్రులు ఉన్నారు. తెలంగాణ లో జనాభ లో రెండో స్థానం ఉన్న మాదిగ లకు ఛాన్స్ లేదు. మాదిగ లకు బీజేపీ ప్రాధాన్యత ఇస్తుంది. ఃఖీూ పాలన లో మాదిగలను అణిచివేశారు.వరంగల్ లో సిటింగ్ ఎంపీ దయాకర్ మాదిగ కు టికెట్ ఇవ్వకపోతే.... ఆయన రాజీనామా చేశారు. కడియం శ్రీహరి మాల. ఇప్పుడు కడియం కావ్య మాలకు ఇప్పుడు ఎంపీ సీటు ఇచ్చారు. అప్పుడు డిప్యూటీ సీఎం గా రాజయ్య మాదిగను దింపి కడియం శ్రీహరి మాల ను డిప్యూటీ సీఎం అయ్యాడు. బీఆర్ఎస్ లో మాదిగలు ఉన్న పదవులను కూడా మాలలు లాకుంటున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలు బీజేపీ కి ఓటు వేయాలని కోరుతున్నాను. తన లక్ష్యం ఎస్సీ వర్గీకరణ. తనకు పదవులు ఇస్తా అని చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి, జగన్ అందరూ అన్నారు. కానీ నేను తీసుకోలేదు. బీజేపీ వరంగల్ ఎంపీ సీటు ఇస్తా అన్నా వద్దు అని చెప్పాను. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎప్పుడు వర్గీకరణ కు మద్దతు ఇవ్వలేదు. ఎమ్మార్పిఎస్ ను చీల్చడం కోసం కేసీఆర్ తో కలిసి ఎన్నో కుట్రలు చేశారు. పదవుల కోసం కండువాలు మార్చే వ్యక్తి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.నాగర్ కర్నూల్ సీటు సంపత్ కు రాకుండా రేవంత్ అడ్డుకున్నారని ఆరోపణలు చేశారు. ఎమ్మార్పిఎస్ూ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ. పార్లమెంట్ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు మాదిగల పట్ల నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నాయి..తెలంగాణ లో షెడ్యూల్ కులాల జనాభ లో 75 శాతం మాదిగలే అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మాదిగలకు సీట్లు కేటాయించడంలో అన్యాయం చేశాయని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లో మాదిగలకు భవిష్యత్తు లేదు..కాంగ్రెస్, బీఆర్ఎస్ కు మాదిగలు ఓట్లు వేయవద్దని కోరారు. రేవంత్ రెడ్డి తన గెలుపునకు రెడ్ల కన్నా మాదిగలు సపోర్ట్ ఎక్కువగా ఉందని గతంలో అన్నారు? కానీ మాదిగలకు మాత్రం న్యాయం చెయ్యడం లేదని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి కి భయం పట్టుకుంది. మాదిగల వల్ల సీట్ పోతుందని భయపడుతున్నారు. మాదిగలను నమ్మించడానికి అలా మాట్లాడుతున్నారు. కానీ నిజంగా మాదిగల మీద ప్రేమ లేదని ఫైర్ అయ్యారు. మాదిగల వైపు ఉన్నాడనీ తెలిస్తే తన సీఎం కుర్చీకి ఎసరువస్తుంది అని భయం అంటూ వ్యాఖ్యలు చేశారు.

# హత్య కేసులో ముగ్గురు అరెస్టు

**ఎల్బీనగర్** హైదరాబాద్ నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత రెండు రోజుల క్రితం జరిగిన మర్డర్ కేసును పోలీసులు ఛేదించారు. ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. హతుడు, హంతకులు గత 15 సంవత్సరాలుగా ప్రాణ స్నేహితులు. షిఫ్ట్ కారులో వెళ్లి హత్య చేసినట్టుగా నిర్ధారించారు. మృతి చెందిన మల్లికార్జున్ పై గతంలో పలు కేసులు నమోదు అయ్యాయి. నిందితులకు పై గతంలో పలు కేసులు వున్నాయి. నిందితులు ముగ్గురిపై రౌడీ షీట్స్ . ఓపెన్ చేస్తామని ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య తెలిపారు.

## రజాకార్ సినిమా నిర్మాతకు బెదిరింపు కాల్స్

**హైదరాబాద్** రజాకార్ సినిమా ప్రదర్శన చేస్తున్నందుకు గూడూరు నారాయణ రెడ్డి కి 1100 బెదిరింపు కాల్స్ వచ్చాయి. దాంతో అయనకు 1+1 సీఆర్పిఎఫ్ జవాన్ లను కేంద్ర ప్రభుత్వం భద్రత కల్పించింది.రజాకార్ సినిమా ఇప్పటికే విజయవంతంగా ప్రదర్శించబడుతోంది.

## ఉపాధి హామీ పనుల్లో బయటపడ్డ
## విగ్రహాలు పూజలు చేస్తున్న స్థానికులు

**జగిత్యాల** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం చర్లపల్లి గ్రామంలో గుట్ట ప్రాంతంలో ఉదయం ఉపాధి హామీ పనుల నిమిత్తం కూలీలు పనులు చేస్తుండగా సుమారు 15కి పైగా విగ్రహాలు బయటపడడంతో అట్టి విగ్రహాలకు కూలీలతో పాటు స్థానికులు పూజలు చేస్తున్నారు.

## కట్టడాలపై మున్సిపల్ అధికారుల కొరడా

**రామగుండం** రామగుండం కార్పొరేషన్ మార్కెట్ ఏరియాలో అక్రమ నిర్మాణాలపై అధికారులు కొరడా జూలిపించారు ప్రధాన వ్యాపార కేంద్రమైన లక్ష్మీ నగర్ ప్రాంతంలో రోడ్డుపై అక్రమంగా నిర్మించుకున్న కట్టడాలను కార్పొరేషన్ అధికారులు కూల్చివేశారు. తమకు కేటాయించిన స్థలంలో కాకుండా రోడ్డును ఆక్రమిస్తూ కొందరు అక్రమ కట్టడాలు చేపట్టారు. దీంతో కార్పొరేషన్ అధికారులు కల్పించుకొని ఆయా కట్టడాలను కూల్చేశారు.

# కాంగ్రెస్‌లో చేరిన విఠల్ రెడ్డి

**ముథోల్** నిర్మల్ జిల్లా ముథోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గడ్డిగారి విఠల్ రెడ్డి ఎట్టకేలకు తన స్వంత గూటికి చేరుకున్నాడు. హైదరాబాద్ లో ముందుగా మంత్రి సీతక్కను కలిసిన విఠల్ రెడ్డి అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నాడు. ఈ సంధర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పార్టీలోకి సాదర స్వాగతం పలికారు. దింతో ఎట్టకేలకు తన సొంత గూటికి చేరాడు. కాంగ్రెస్ పార్టీ తరపున 2014 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి రమాదేవిపై గెలుపొందిన విఠల్ రెడ్డి అనంతరం అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. అనంతరం 2018 లో టీఆర్ఎస్ తరపున బరిలోకి దిగి మరోమారు బీజేపీ అభ్యర్థి రమాదేవిపై గెలిచి రెండు పర్యాయాలు విజయం సాధించాడు. ఈ మధ్య కాలంలో విఠల్ రెడ్డిపై వ్యతిరేకత పెరగడం, పార్టీలోని సీనియర్ నాయకులు తిరుగుబాటు చేయడంతో 2023 ఎన్నికల్లో ఘోర పరాజయం చవిచూసాడు. తన అనుచరులను ముందుగానే కాంగ్రెస్ పార్టీలోకి పంపి ఎట్టకేలకు కాంగ్రెస్ తీర్థం పుచుకుంటారన్న ఊహాగానాలు నిజం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# నీటి గుంటలో పడి బాలుడి మృతి

**నెల్లూరు** నెల్లూరు జిల్లా కావలి మద్దూరుపాడు టిడ్కో గృహా సముదాయం వద్ద ప్రభుత్వ నిర్లక్ష్యం బాలున్ని బలి తీసుకునింది.టిడ్కో గృహ సముదాయంలో గృహప్రవేశానికి ఉలవపాడు మండలం మన్నేటికోటకు చెందిన రాజేష్ తన కుటుంబ సభ్యులతో వచ్చారు. టిట్కో గృహాల సమీపంలో ఉన్న నీటి గుంటలో రాజేష్ కుమారుడు గోవర్ధన్ (10) ప్రమాదవశాత్తు కాలు జారి నీటిలో పడ్డాడు. స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ఆ నీటి గుంట వద్దకు చేరుకున్న ఫైర్ సిబ్బంది సుమారు మూడు గంటలు శ్రమించి, గోవర్ధన్ ను బయటికి తీశారు. హుటాహుటిన వైద్యశాలకు తరలించారు. అప్పటికే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు తెలియజేశారు. ఈ ఘటనకు కారణం టిట్కో గృహాలకు ప్రహరీ లేకపోవడమే కారణం అని స్థానికులు తెలియజేస్తున్నారు.

## ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు
# రూ.20 లక్షలు విరాళం

**తిరుమల** బెంగుళూరుకు చెందిన అగర్వాల్ ఇండెక్స్ పర్సన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ గురువారం ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.20 లక్షలు విరాళం అందించింది.ఈ సంస్థ ప్రతినిధి రాఘవేంద్ర ఈ మేరకు విరాళం డిడిని తిరుపతిలోని పరిపాలన భవనంలో టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డికి అందజేశారు.



## శ్రీశైల దేవస్థానమునకు

# వెండి వస్తువులు బహూకరణ



**శ్రీశైలం** గురువారం రోజు అవనిగడ్డకు చెందిన వల్లభనేని రామరావు దంపతులు వెండివస్తువులను శ్రీశైల దేవస్థానమునకు సమర్పించారు.వీటిలో 740 గ్రాముల బరువుగల వెండి బిందె-1, 390 గ్రాముల బరువుగల వెండి ప్రమిదలు -2, 150 గ్రాముల బరువుగల వెండి ప్లేటు-1, 180 గ్రాముల బరువుగల వెండి అక్షిత గిన్నెలు-2, 35 గ్రాముల బరువుగల అగరుబత్తి స్టాండ్ అందజేయడం జరిగింది. అమ్మవారి ఆలయ ప్రాంగణములోని ఆశీర్వచన మండపంలో సహాయ కార్యనిర్వహణాధికారి స్వాములకు అందజేశారు.అనంతరం దాతలకు శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలను, ప్రసాదాలు అందజేయడం జరిగింది.

# ఆర్యవైశ్యులకు తోడుగా వైసిపి

## - ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి



**ఆత్మకూరు** నెల్లూరు జిల్లా ఆత్మకూరులోని త్రికోటేశ్వర కళ్యాణ మండపంలో ఆత్మకూరు ఆర్యవైశ్యుల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా స్థానిక శాసనసభలు విక్రమ్ రెడ్డి, కూడా చైర్మన్ ద్వారక నాథ్, మాజీ ఎమ్మెల్సీ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఆర్యవైశ్య నాయకులు లక్ష్మణ్, చిన్ని సుధీర్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం, నేడు వైసిపి ప్రభుత్వం అండగా నిలిచాయని తెలిపారు. గత ప్రభుత్వంలో వ్యాపారులు వ్యాపారం చేసుకోవడానికి భయపడ్డారని వైసిపి పాలనలో ఆర్య వైశ్యులు సులభతరంగా వ్యాపారాలను నిరంతరం ఉత్సాహంగా కొనసాగిస్తున్నారని, ఆత్మకూరు పట్టణానికి వస్తే ఎంక్రోచ్మెంట్ విషయంలో దివంగత నేత మంత్రి గౌతమ్ రెడ్డి ఆదుకున్న విషయాన్ని సభాముఖంగా తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో ఆత్మకూరు పట్టణ ఆర్యవైశ్య సంఘం విక్రమ్ రెడ్డికి అండగా ఉండి ఆయన విజయంలో భాగస్వామ్యం అవుతామని తెలియజేశారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా వివిధ హోదాల్లో వివిధ వ్యాపారాలు స్థిరపడిన ఆర్యవైశ్యులు అందరూ కలిసి వైఎస్ఆర్సిపి అధికారంలో రావడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోపారం వెంకట రమణమ్మ, వైస్ చైర్మన్ లు షేక్. సర్దార్, డాక్టర్ శ్రావణ్ కుమార్, సచివాలయాల కన్వీనర్ డాక్టర్ ఆదిశేషయ్య, వైసీపీ పట్టణ కన్వీనర్ అల్లా రెడ్డి ఆనంద్ రెడ్డి, వైసీపీ నాయకులు ఇందూరు వెంకటరమణ రెడ్డి , నోటి వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నారా భువనేశ్వరికి ఘన స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



**బద్వేలు** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి కి గురువారం మధ్యాహ్నం బద్వేల్ లో ఘన స్వాగతం లభించింది నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా రోడ్డు మార్గాన తిరుమల నుంచి బద్వేల్ నియోజకవర్గంలోని అట్లూరు క్రాస్ రోడ్ వద్దకు చేరుకోగానే బద్వేల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, తనయుడు యువ నాయకుడు రితీష్ రెడ్డి, బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ జనసేన ,బిజెపి, అసెంబ్లీ అభ్యర్థి బొజ్జ రోశన్న, తెలుగుదేశం పార్టీ యువనేత రితేష్ కుమార్ రెడ్డి సతీమణి లీల కైవల్య రెడ్డి, అట్లూరు మండల ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి, రెడ్డయ్య పుష్ప గుచ్చం ఇచ్చిఘన స్వాగతం పలికారు. . ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య,యువ నాయకుడు రితీష్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రేణులు కార్యకర్తలు పాల్గొని బద్వేల్ కడప ప్రధాన రహదారిఅట్లూరు క్రాస్ రోడ్ శ్రీ అవధూత అబ్బిరెడ్డి స్వామి ఆలయం వద్ద తేనేటి విందు ఏర్పాటు చేశారు.

అనంతరం క్రాస్ రోడ్డుచేరుకోగానే నారా భువనేశ్వరికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి అందరికీ అభివాదం చేస్తూ నిజం గెలవాలి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ని అధికారంలోకి తెచ్చేందుకు జనసేన బిజెపి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఉమ్మడిగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదేవిధంగా అక్కడికి చేరుకున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు నాయకులు యువ నాయకుడి అభిమానులు పెద్ద ఎత్తున సీఎం చంద్రబాబు నాయుడు , సీఎం చంద్రబాబు నాయుడు అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా దేవాన్ష్ ఫోటో తో కూడిన కేక్ ను నారా భువనేశ్వరి చేత కేక్ కట్ చేపించారు .పోరుమామిళ్ల మండలంలోని బాధిత కుటుంబాలనుపరామర్శించి రాత్రికి బద్వేల్ పట్టణం ఆర్ఆర్ కన్వెన్షన్ హాల్ చెన్నంపల్లి కి చేరుకోనున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పంచ పంచమర్తి అనురాధ, కంచర్ల శ్రీకాంత్ ,జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ రెడ్డి,కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పుత్త చైతన్య రెడ్డి ,బద్వేల్ ఎస్సీ సెల్అధ్యక్షులు కాకి రిషికేశవ, అట్లూరు మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బోవిల్ల. అమర్నాథ్ రెడ్డి, అబ్బిరెడ్డి గారి బోవిల్ల. నరసింహారెడ్డి, కొల్లు. వెంకటసుబ్బారెడ్డి, బోవిల్ల. జై కృష్ణారెడ్డి, కళాశాల ఏవో సుధాకర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, యూత్ లీడర్ బాలకృష్ణ, సంజీవ్, మస్తాన్ యాదవ్, మిత్తి కాయల సునీత యాదవ్, మిత్తికాయల రమణ, శివయ్య స్వామి, సర్పంచ్ సుధా, ఎంపీటీసీలక్ష్మీదేవి, గంగిరెడ్డి, నర్సారెడ్డి పాటూరు చిలిపి కృష్ణారెడ్డి,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటరు తమ ఓటు హక్కును

# స్వేచ్ఛగా వినియోగించుకోండి

**- పాణ్యం నియోజకవర్గ ఆర్వో/ జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య**




**కర్నూలు :** నియోజకవర్గంలోని ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని పాణ్యం నియోజకవర్గ ఆర్వో/ జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య పేర్కొన్నారు. గురువారం కల్లూరు మండలంలోని షరీన్ నగర్ నందుగల ఖూ 14,ఖూ 15 పోలింగ్ స్టేషన్ లను పరిశీలించారు. అనంతరం స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా కల్లూరు మండలం షరీన్ నగర్ లోని జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి కల్లూరు ఎంఈఓ ఆఫీస్ వరకు నిర్వహించిన ఓటర్ల అవగాహన ర్యాలిలో పాణ్యం నియోజకవర్గ ఆర్వో/జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పాల్గొన్నారు.పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో భాగంగా ఖూ 14,ఖూ 15 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.పాణ్యం నియోజకవర్గం ఆర్వో/జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ ఓటర్లు ఎవరికి భయపడాల్సిన అవసరం లేదన్నారు, నచ్చినవారికి ఓటు వేసుకోవచ్చని అన్నారు.స్వీప్ (౹ాంఇఇఖ) "సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ ప్రోగ్రాం" కార్యక్రమంలో భాగంగా ఈరోజు ర్యాలీని నిర్వహించుకోవడం జరిగింది అన్నారు. ర్యాలీలో పాల్గొన్న యువత ఓటు హక్కు ప్రాముఖ్యతను గురించి ఓటర్లకు తెలియజేసి వారి ఓటును సద్వినియోగం చేసుకొనేలా ఓటర్ ను చైతన్య పరచాలని జాయింట్ కలెక్టర్ యువ ఓటర్లకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కల్లూరు తహసీల్దార్ ముని వేలు, బూత్ స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై

# ప్రత్యేక దృష్టి

**- జిల్లా కలెక్టర్ డా.జి.సృజన**



**కర్నూలు :** జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించామని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ డా.జి.సృజన ఒక ప్రకటనలో తెలిపారు.ఇందులో భాగంగా ఎన్నికల షెడ్యూల్ వచ్చినప్పటి నుండి 20 వ తేదీ వరకు పబ్లిక్ ప్రాపర్టీస్ మీద ఉన్న 15115 గోడ రాతలు, పోస్టర్లు, బ్యానర్లు తదితరాలను తొలగించామని కలెక్టర్ తెలిపారు.. అదే విధంగా ప్రైవేట్ ప్రాపర్టీస్ మీద ఉన్న 5649 గోడ రాతలు, పోస్టర్లు, బ్యానర్లు తదితరాలను తొలగించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించిన 12 మంది వాలంటీర్లను ఉద్యోగం నుంచి తొలగించామని కలెక్టర్ తెలిపారు.. కర్నూలు నియోజక వర్గం నుండి ఒకరు, ఆదోని నియోజకవర్గం నుండి ఒకరు, ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి 8 మంది, పాణ్యం నియోజకవర్గం నుంచి ఇద్దరు, మొత్తం 12 మంది వాలంటీర్లను తొలగించామని కలెక్టర్ వివరించారు. ఓటర్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1950 ద్వారా 420 కాల్స్ రాగా వాటిని పరిష్కరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అలాగే ఔాఉఖ కింద 594 ఫిర్యాదులు రాగా 461 ఫిర్యాదులను పరిష్కరించామన్నారు..కర్నూలు జిల్లా టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 7755, కాల్ సెంటర్ నెంబర్ 08518-220125 ద్వారా 9 కాల్స్ రాగా వాటిని పరిష్కరించడం జరిగిందన్నారు..

### అందుబాటులో సి విజిల్' యాప్.

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన నాటి నుంచి 'సి విజిల్' యాప్ అందుబాటులోకి వచ్చిందని కలెక్టర్ తెలిపారు..ఎన్నికల ఉల్లంఘనలపై సాక్ష్యాలతో సహా అందులో పొందుపరచవచ్చని, ఫొటో లేదా వీడియో లేదా ఆడియో రూపంలో రికార్డ్ చేసి యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు..ఫిర్యాదు చేసిన 5 నిమిషాల్లో ఎన్నికల అధికారులు దీనిపై విచారణ చేపట్టి 100 నిమిషాల్లో సదరు ఫిర్యాదుపై కచ్చితమైన చర్యలు తీసుకుంటారని,దీన్ని పౌరులు ఎవరైనా వినియోగించవచ్చని కలెక్టర్ తెలిపారు ..జిల్లాలో సి విజిల్ యాప్ ద్వారా 46 ఫిర్యాదులు రాగా ఇందులో సహేతుకంగా ఉన్న 28 ఫిర్యాదులను పరిష్కరించామని కలెక్టర్ తెలిపారు. 71 శాతం ఫిర్యాదులను సకాలంలో వీటిని పరిష్కరించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు..వంద శాతం సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు..

## మార్చి 24, 25వ తేదీల్లో

# తిరుమలలో తుంబురుతీర్థ ముక్కోటి

- మార్చి 24వ తేదీ ఉదయం 5 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు
- మార్చి 25వ తేదీ ఉదయం 5 నుండి 11 గంటల వరకు మాత్రమే భక్తులకు అనుమతి
- ముక్కోటికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు

**తిరుమల** తిరుమల శ్రీ తుంబురు తీర్థ ముక్కోటి ఉత్సవం మార్చి 24, 25వ తేదీల్లో ఘనంగా జరుగనుంది. తీర్థానికి విశేషంగా విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. ఇందులో భాగంగా తుంబురు తీర్థానికి మార్చి 24వ తేదీ ఉదయం 5 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు, మళ్లీ మరుసటి రోజైన మార్చి 25వ తేదీన ఉదయం 5 నుంచి 11 గంటల వరకు మాత్రమే భక్తులను అనుమతిస్తారు. పాపవినాశనం డ్యామ్ వద్ద భక్తులకు అల్పాహారం, అన్నప్రసాదాలు, త్రాగునీరు అందిస్తారు. ప్రథమ చికిత్స కేంద్రాలు, అంబులెన్సులు, మందులు, పారామెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంచనున్నారు.తీర్థానికి ఎక్కువ దూరం నడవాల్సింది వస్తుంది కావున గుండె, శ్వాస కోస సమస్యలు, స్థూలకాయం ఉన్నవారికి అనుమతి లేదు. భక్తులు వంట సామగ్రి, కర్పూరం, అగ్గిపెట్టెలు తీసుకురాకూడదని టిటిడి విజ్ఞప్తి చేస్తోంది.పోలీసుశాఖ, అటవీశాఖ, టిటిడి విజిలెన్స్ విభాగం సమన్వయంతో పాపవినాశనం నుండి తుంబురు తీర్థం వరకు అక్కడక్కడ భద్రతా సిబ్బందిని వుంచి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టనున్నారు. ఫాల్గుణ మాసంలో ఉత్తరఫల్గుణీ నక్షత్రంతో కూడిన పౌర్ణమినాడు తుంబురు తీర్థ ముక్కోటి నిర్వహించడం ఆనవాయితీ. ఈ పర్వదినాన తీర్థస్నానమాచరించి, దానధర్మాలు చేసి స్వామివారిని భక్తులు దర్శించుకుంటారు. ప్రకృతి సౌందర్యాల నడుమ నిర్వహించే తుంబురు తీర్థ ముక్కోటిని దర్శించి, స్నానమాచరించడం ఒక ప్రత్యేక అనుభూతిగా భావిస్తారు. ఈ ముక్కోటిలో టిటిడి అధికారులు, అర్చకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొంటారు.

# సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి

- సిజేరియన్లను తగ్గించాలి
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. పుప్పాల .శ్రీధర్
- అత్యధిక శాతం సాధారణ ప్రసవాలు చేసిన వైద్యులను సన్మానం



**జగిత్యాల :** గర్భిణీలకు సిజేరియన్ ఆపరేషన్లు తగ్గించాలని,సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. పుప్పాల శ్రీధర్ కోరారు..గురువారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాల్ లో జిల్లాలోని స్త్రీ వైద్య నిపుణులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుప్పాల శ్రీధర్ సాధారణ ప్రసవాల పెంచడానికి తీసుకోవలసిన చర్యల గురించి చర్చించారు.. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ సాధారణ ప్రసవాల వల్ల యొక్క ప్రయోజనాలను గూర్చి ప్రజల లోపల విరివిగా అవగాహన కల్పించి, గర్భిణులను, వారి కుటుంబ సభ్యులను సాధారణ ప్రసవాలకు సుముఖంగా ఉండే విధంగా చైత్యన పరచాలని, ఇందుకు జిల్లాలోని అందరూ నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాల సభ్యులు, వైద్యులు, ముఖ్యంగా స్త్రీ వైద్య నిపుణులు తమదైన తోడ్పాటు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కోరారు. స్త్రీ వైద్య నిపుణులు అందించిన సూచనలు, సలహాలను స్వీకరించారు..ఆనంతరం ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా లోని స్త్రీ వైద్య నిపుణులు మాట్లాడుతూ, ప్రాథమిక స్థాయి నుండి ప్రజలలో సాధారణ ప్రసవాల వల్ల కలిగే ప్రయోజనాల గురించి విరివిగా ప్రచారం చేస్తు మానసికంగా సంసిద్ధులను చేయాలని, ఆసుపత్రుల్లో అట్టి విషయాలను తెలిపే పోస్టర్స్, కరపత్రాలను అందించడం, వ్యాయమ విదానాలను చూచించే పోస్టర్స్ ఏర్పాటు చేయడం, అందుకు అనుగుణంగా, సాదారణ ప్రసవాలకు వివిధ శారీరక వ్యాయామాల ప్రాముఖ్యత గూర్చి అవగాహన కల్పించడంతో పాటు తాము పూర్తిగా తమవంతు సహకారం అందించి తోడ్పడగలం అని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గత సంవత్సరం జిల్లాలో అత్యధిక శాతం సాధారణ ప్రసవాలు చేసిన వైద్యులును సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, ప్రోగ్రాం అధికారులు డా.సమియుద్దీన్, డా. యన్. శ్రీనివాస్,డా. యం. జైపాల్ రెడ్డి, జగిత్యాల్, కోరుట్ల, మెట్ పల్లి ఐ.ఎం.ఏ. అధ్యక్షులు, సెక్రెటరిలు సీనియర్ వైద్య నిపుణులు డా.మంగాదేవి, డా. రామేశ్వరి, డా. వి. ప్రభాకర్, జిల్లా లోని వివిధ పట్టణాల స్త్రీ వైద్యనిపుణులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 8న ఖగోళంలో అద్భుతం

## - గత 50 ఏళ్లలో ఇదే సుదీర్ఘ సూర్యగ్రహణం



**న్యూయార్క్ :** వచ్చే నెల 8న ఖగోళంలో అద్భుతం జరుగనుంది. ఈ ఏడాది మొదటి సంపూర్ణ సూర్యగ్రహణం ఆ రోజున సంభవించనుంది. సాధారణంగా భూమికి సూర్యుడికి మధ్య చంద్రుడు వచ్చినప్పుడు సూర్యగ్రహణం ఏర్పడుతుంది. అప్పుడు కొంత సమయం చీకటిగా మారుతుంది. అయితే భూమి, సూర్యునికి మధ్య వచ్చిన చంద్రుడు వృత్తాకారం సూర్యుడిని పూర్తిగా కప్పేస్తే సంపూర్ణ సూర్యగ్రహణం సంభవిస్తుంది. దీనికారణంగా సూర్యుని కిరణాలు భూమిని చేరుకోలేవు. దీంతో కొన్ని ప్రాంతాల్లో పూర్తిగా అంధకారం ఏర్పడుంది.

**సుదీర్ఘ సూర్యగ్రహణం..** గత 50 ఏళ్లలో ఇదే సుదీర్ఘ సూర్యగ్రహణం. భారత కాలమానం ప్రకారం ఏప్రిల్ 8న తేదీ అమావాస్య తిథి రాత్రి 9.12 గంటలకు సూర్యగ్రహణం ప్రారంభమై తెల్లవారు జామున 1.25 గంటలకు ముగియనుంది. అంటే ఈ గ్రహణం మొత్తం సమయం 4 గంటల 39 నిమిషాల పాటు ఉండనుంది. దీంతో ఏప్రిల్ 8న సంభవించే సూర్యగ్రహణం ఈ సంవత్సరంలోనే అత్యంత సుదీర్ఘమైన సూర్యగ్రహణం అని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అంతేకాదు సంపూర్ణ సూర్యగ్రహణ అద్భుతమైన దృశ్యం 50 సంవత్సరాల క్రితం కనిపించింది. ఇప్పుడు ప్రజలు ఈ సంవత్సరం మళ్లీ చూడగలరని అంటున్నారు. అయితే ఇది భారత్‌లో కనిపించదు.

రింగ్ ఆఫ్ ఫైర్ గతేడాది అక్టోబర్ 14న ఏర్పడిన సంపూర్ణ సూర్యగ్రహణానికి ఓ ప్రత్యేకత ఉంది. సూర్యగ్రహణం సమయంలో అత్యంత అరుదుగా ఏర్పడే 'రింగ్ ఆఫ్ ఫైర్' (ఉంగరం ఆకృతిలో సూర్య వలయం) ఆకాశంలో ఆవిష్కృతమైంది. ఇది అమెరికా, మెక్సికో సహా దక్షిణ, మధ్య అమెరికాలోని పలు దేశాల్లో మాత్రమే కనపడింది. ఈ దేశాల్లో 'రింగ్ ఆఫ్ ఫైర్' చివరిసారి 2012లో కనిపించగా, తర్వాత 2046లో రానుంది.

## పటిష్ట మైన ప్రణాళికతో రానున్న

# లోక్ సభ ఎన్నికల నిర్వహణ

- జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్
- జిల్లాకు అక్రమంగా డబ్బు, మద్యం, ఇతర వస్తువులు రానీయకుండా పకడ్బందీగా చెక్ పోస్టు ల నిర్వహణ.
- సోషల్ మీడియా పై నిఘా కొరకు 24x7 ఐటీ సభ్యుల తో కూడిన స్పెషల్ టీం



**జగిత్యాల :** జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో రాబోవు లోక్ సభ ఎన్నికలు జరిగేలా జిల్లా ఎన్నికల అధికారి తోపాటు ఇతర శాఖల సమన్వయంతో కలిసి పని చేస్తున్నామని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు.. తద్వారా జిల్లాలోని ప్రతి పౌరుడు స్వేచ్ఛగా తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణం కల్పిస్తాం అన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టిక్ సర్వైలెన్స్ టీమ్ లు, వీడియో టీమ్ లు, ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. జిల్లా ప్రజలు పోలీసులకు సహకరిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికలు నియమావళిని పాటించాలని కోరారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100 కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. ప్రత్యేక ఇంటలిజెన్స్ ద్వారా సమాచారాన్ని సేకరించి ఎలక్షన్ కమిషన్ గైడ్ లైన్స్ ప్రకారం ఎన్నికల నియమావళిని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ఢిల్లీ సీఎం అరెస్ట్

ముందు ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ రామ్ నివాస్ గోయల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్ట్ చేసినా ఆయన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయరని తెలిపారు. ఎన్నికలకు ముందు ఆయన గొంతు నొక్కేందుకు కేంద్రం ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఆయనను అరెస్ట్ చేస్తే జైలు నుంచి ఢిల్లీని పరిపాలన చేస్తారని సాయంత్రమే చెప్పారు. అంతకుముందు రామ్ నివాస్ గోయల్ మాట్లాడుతూ 'ముఖ్యమంత్రి నివాసం వద్ద మోహరించిన బలగాలను చూస్తే ఆయనను అరెస్ట్ చేయడానికి ఈడీ వచ్చినట్లుగా కనిపిస్తోంది. కేసు విచారణకు కోర్టు అంగీకరించినప్పటికీ ఈడీ ఎందుకు ఇలా వ్యవహరిస్తోంది. మనీష్ సిసోడియాను గత ఏడాది అరెస్ట్ చేసిన ఈడీ ఇప్పటి వరకు ఆయనపై చేసిన ఆరోపణలను నిరూపించలేకపోయింది. తమకు ఇది చిన్న ఎదురుదెబ్బ... అయినా పార్టీ మరింత బలపడుతుంది. అరెస్ట్ తర్వాత సీఎం కేజ్రీవాల్ రాజీనామా చేయవద్దని పార్టీ, ఎమ్మెల్యేలందరూ నిర్ణయించారు. జైలు నుంచే ప్రభుత్వాన్ని నడిపిస్తారు' అన్నారు.

### సుప్రీంకోర్టుకు కేజ్రీవాల్

లిక్కర్ స్కామ్ కేసులో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కి హైకోర్టు గట్టి షాక్ ఇచ్చింది. ఈడీ తనను అరెస్ట్ చేయకుండా రక్షణ కోరుతూ కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టుని ఆశ్రయించారు. ఈ విజ్ఞప్తిని కోర్టు గురువారం తోసిపుచ్చింది. ఈడీ అరెస్ట్ నుంచి కేజ్రీవాల్ కు మినహాయింపు ఇవ్వలేమని తేల్చి చెప్పింది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో తాము ఈ కేసులో జోక్యం చేసుకోమని స్పష్టం చేసింది. అయితే ఈ పిటిషన్‌పై స్పందించాలని ఈడీని ఆదేశించింది. ఏప్రిల్ 22వ తేదీన మరోసారి విచారణ జరుపుతామని వెల్లడించింది. కానీ అంతలోనే ఈడీ అధికారులు కేజ్రీవాల్ నివాసానికి చేరుకుని సోదా చేస్తున్నారు.

# మోదీకి ఈసీ షాక్

ప్రచారాన్ని ఆపాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఈ వికసిత్ భారత్ క్యాంపెయిన్ నిలిపివేయాలని కేంద్ర ఐటీ శాఖకు ఈసీ ఆదేశాలు జారీ చేసింది. అయితే ఎన్నికల కోడ్ అమల్లోకి రాకముందు పంపించిన మెసేజ్‌లు కూడా పలు కారణాలతో ఆ తర్వాత కూడా ఆలస్యంగా వాట్సాప్‌లలో వస్తున్నాయని ఈసీకి ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలోనే ఇక నుంచి వికసిత్ భారత్‌కు సంబంధించి ఎలాంటి వాట్సాప్ మెసేజ్‌లు పంపించవద్దని ఐటీ శాఖకు ఈసీ స్పష్టం చేసింది. ఇక వికసిత్ భారత్ సంపర్క్ పేరుతో కేంద్ర ప్రభుత్వం గత కొన్ని రోజులుగా వాట్సాప్‌లో మెసేజ్‌లు పంపిస్తోంది. ఇందులో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పేరుతో ఒక లేఖను పంపిస్తున్నారు. గత 10 ఏళ్లుగా దేశంలోని 140 కోట్ల కంటే ఎక్కువ మంది భారతీయులు వివిధ పథకాల ద్వారా నేరుగా లబ్ధి పొందారు. భవిష్యత్‌లో కూడా వారు ఈ పథకాల ఫలాలను అందుకుంటారు. ఈ క్రమంలోనే వికసిత్ భారత్ లక్ష్యాలను సాధించుకునేందుకు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ చాలా అవసరం అని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే సూచనలు, సలహాలు, ఫీడ్ బ్యాక్‌ను అందించాలని ఆ వికసిత్ భారత్ సంపర్క్ మెసేజ్‌లో ఉంది.

# చంద్రబాబుతో పవన్ సమావేశం

ఉన్న అభ్యర్థులు, సీట్ల అంశంపైనా మాట్లాడుకున్నట్లుగా తెలుస్తోంది. టీడీపీ ఇంకా 16అసెంబ్లీ, 17పార్లమెంట్ అభ్యర్థుల్ని ఖరారు చేయాల్సి ఉంది. అలాగే పవన్ కల్యాణ్ కూడా మరికొన్ని సీట్లకు అభ్యర్థుల్ని ఖరారు చేయనున్నారు. ఈ భేటీలో ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, అభ్యర్థుల ఖరారుకు తుది కసరత్తు, ఉమ్మడి ప్రచార వ్యూహం పై అధినేత ల మధ్య కీలక చర్చ జరిపారు.

### 27 నుంచి పవన్ కల్యాణ్ ప్రచారం

జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఈ నెల 27వ తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో ప్రచారాన్ని నిర్వహించనున్నారు. ముందుగా ఉత్తరాంధ్ర నుంచి తన ప్రచారాన్ని ప్రారంభించాలని నిర్ణయించారు. తొలి విడత ప్రచారంలో భాగంగా ముఖ్యమైన నియోజకవర్గాల్లో పవన్ కల్యాణ్ ప్రచారం ఉండనుందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. వారాహి వాహనాన్ని ఇందుకోసం సిద్ధం చేస్తున్నారు. గ్యాప్ లేకుండా ఈ నెల 27వ తేదీ నుంచి పవన్ కల్యాణ్ ప్రచారం ఉండనుందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. తాను పోటీ చేయనున్న పిఠాపురం నియోజకవర్గంలోనూ పవన్ కల్యాణ్ తొలి విడత ప్రచారంలో పర్యటించనున్నారని చెబుతున్నారు. పవన్ కల్యాణ ప్రచారానికి సంబంధించి పూర్తి సెడ్యూల్ నేడో రేపో విడుదల అయ్యే అవకాశం ఉంది.

### 26 నుంచి చంద్రబాబు ప్రచారం

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఈ నెల 26వ తేదీ నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. లోక్‌సభ నియోజకవర్గాల వారీగా ఆయన ప్రచారం నిర్వహించనున్నారు. మొత్తం ఇరవై రోజుల పాటు ఆయన ఏకబిగిన ప్రచారం చేయాలని చంద్రబాబు నిర్ణయించారు. ప్రజాగళం పేరుతో చంద్రబాబు ప్రచారాన్ని నిర్వహించడానికి రెడీ అయ్యారు. తొలుత చిత్తూరు జిల్లా నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించాలని చంద్రబాబు నిర్ణయించారు. ఈ నెల 24, 25వ తేదీల్లో తొలుత కుప్పం నియోజకవర్గంలో పర్యటించిన అనంతరం ఈనెల 25న ఆయన చిత్తూరు జిల్లాలో ప్రచారాన్ని ప్రారంభించనున్నారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. చంద్రబాబు ఎన్నికల ప్రచారం కోసం పార్టీ నేతలు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

### ప్రధానితో కలిసి నాలుగు ఉమ్మడి సభలు

బీజేపీతో కలిసి ఉమ్మడి ప్రచారం నిర్వహించనున్నారు. మొత్తంగా నాలుగు చోట్ల బహిరంగసభలు పెట్టే అవకాశం ఉంది. అన్ని వైపులా .. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ప్రచారం ఒకేసారి ఉండేలా చూసుకోనున్నారు. చంద్రబాబు, పవన్ తో పాటు లోకేష్ కూడా ప్రచారం చేయనున్నారు.

# విశాఖలో సీబీఐ ఆపరేషన్ గరుడ

విశాఖపట్నం (ప్రశ్న న్యూస్) బ్రెజిల్ నుంచి విశాఖ సీ పోర్టుకు వచ్చిన ఓ భారీ నౌకలో ఉన్న సరుకును చూసి సీబీఐ అధికారులకు మైండ్ బ్లాంక్ అయింది. ఏకంగా పాతిక వేల కేజీల డ్రగ్స్ ను దేశంలోకి డంప్ చేసేందుకు ప్రయత్నించారు. ఇంత పెద్ద మొత్తంలో డ్రగ్స్ స్వాధీనం చేసుకోవడం ఇదే మొదటి సారి. అంతర్జాతీయ స్థాయిలో డ్రగ్స్ ముఠాల్ని పట్టుకోవడానికి ఈ రాకెట్ ను ఛేధించడానికి ఆపరేషన్ గరుడ ను సీబీఐ నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా నిఘా పెట్టినప్పుడు విశాఖ పోర్టుకు పెద్ద ఎత్తున డ్రగ్స్ పంపిస్తున్నట్లుగా సమాచారం తెలిసింది. దీంతో నిఘా పెట్టిన సీబీఐ అధికారులు షిప్ వైజాగ్ పోర్టుకు రాగానే పట్టుకున్నారు. డ్రగ్స్ కంటెయినర్‌ను బ్రెజిల్ లోని శాంటోస్ పోర్టులో బుక్ చేసుకున్నారు. విశాఖ పట్నంలో డెలివరీ ఇచ్చేలా ఈ బుకింగ్ జరిగింది. విశాఖపట్నంలోని ఓ ప్రైవేటు కంపెనీ ఈ కన్‌సైన్ మెంట్ అందుకోవాల్సి ఉంది. బీర్‌ను తయారు చేయడానికి ఉపయోగించే కొన్ని రకాల గింజలను ఎగుమతి చేసినట్లుగా పత్రాలు సృష్టించారు.

ఒక్కో బ్యాగులో ఇరవై ఐదు కేజీల చొప్పున మొత్తం వెయ్యి బ్యాగుల్లో ఇరవై ఐదు వేల కేజీల సరుకును పంపినట్లుగా పత్రాల్లో ఉంది. నార్కోటిక్ అధికారులకు వచ్చిన సమాచారం మేరకు.. ఈ సరుకును స్వాధీనం చేసుకున్నారు. ఇందులో బీరు తయారు చేసే గింజలతో పాటు పెద్ద ఎత్తున ఇతర డ్రగ్స్ పదార్దాలును కూడా సరఫరా చేసినట్లుగా గుర్తించారు. మొత్తం కన్ సైన్ మెంట్ ను సీబీఐ అధికారులు సీజన్ చేశారు.

కేసు నమోదు చేశారు. సరుకును తెప్పించుకున్న వారిపైనా ఈ స్మగ్లింగ్ లో భాగం అయి గుర్తు తెలియని వ్యక్తులపైనా కేసులు పెట్టారు. ఈ ఆపరేషన్ గరుడ ద్వారా అంతర్జాతీయ డ్రగ్ రాకెట్‌ను ముఖ్యంగా పోర్టుల ద్వారా డ్రగ్స్ రవాణా చేస్తున్న వారిని పట్టుకున్నట్లుగా సీబీఐ చెబుతోంది. ఇతర పదార్థాలతో కలిసి ఎవరికీ అనుమానం రాకుండా డ్రగ్స్ సరఫరా చేస్తూ ఈ అంతర్జాతీయ ముఠా ప్రపంచవ్యాప్తంగా డ్రగ్స్ సరఫరా చేస్తోంది. ఇంటర్ పోల్ అందించిన సమాచారంతో సీబీఐ ఇలాంటి తఆపరేషన్లను తరచూ నిర్వహిస్తోంది.

అంతర్జాతీయ స్థాయిలో ఇలాంటి ముఠాల ఆట కట్టించడానికి ఎప్పుడూ ప్రత్నిస్తోంది. ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తు కొనసాగుతోంది. కీలకమైన విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. విశాఖ పోర్టులో గతంలో డ్రగ్స్ ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ లభించలేదు. మొదటి సారి దొరికాయా లేకపోతే ఇంతకు ముంద విశాఖ పోర్టు ద్వారా సిటీలోకి ఏమైనా డ్రగ్స్ వచ్చేశాయా అన్నదానిపై వివరాలు బయటకు రావాల్సి ఉంది. ఇప్పటికే గంజాయి విశాఖ మన్యం ప్రాంతం నుంచి దేశవ్యాప్తంగా సరఫరా అవుతోందన్న విమర్శలు ఎదుర్కొంటోంది. ఇప్పుడు ఏకంగా బ్రెజిల్ నుంచి వేల కిలోల డ్రగ్స్ నేరుగా విశాఖకే దిగుమతి కావడం సంచలనం అవుతోంది.

# పణీత్ రావుకు హైకోర్టులో చుక్కెదురు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు ప్రధాన నిందితుడు ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావుకు హైకోర్టులో షాక్ తగిలింది. ఈ కేసులో అతడు దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం తన విచారణ జరగడం లేదంటూ ప్రణీత్‌రావు బుధవారం పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై బుధవారమే వాదనలు జరగాయి. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది గండ్ర మోహన్‌రావు వాదనలు వినిపిస్తూ 24 గంటలూ ప్రణీత్‌రావును పోలీసులు విచారిస్తున్నారన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం.. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే విచారించాల్సి ఉన్నా.. దాన్ని పాటించడంలేదని నాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. ప్రణీత్ పరువుకునష్టం కలిగించేలా అధికారులు వివరాలు మీడియాకు లీక్ చేస్తున్నారన్నారు. అనంతరం పీపీ పల్లె నాగేశ్వర్‌రావు వాదిస్తూ పిటిషనర్ న్యాయవాది వాదనలు సరికాదన్నారు. 2023లో అక్రమంగా ప్రతిపక్ష పార్టీ నేతల ఫోన్లు ట్యాపింగ్ చేశారని చెప్పారు. నిబంధనల మేరకే ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ చేస్తోందని చెప్పారు. ఈ వాదనలను విన్న హైకోర్టు ప్రణీత్ రావు పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పును వెల్లడించింది. ఈ సందర్భంగా కింది స్థాయి కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టు సమర్థించింది. ఇక ఈ కేసు విచారణలో సంచలనాలు వెలుగు చూస్తున్నాయి. ఎస్ఐబీ స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ అడ్డాగా మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు అండ్ టీమ్ నిర్వాకాల డొంకలు కదులుతున్నాయి. సర్వీస్ ప్రొవైడర్ల సహకారం లేకుండానే కొత్త మాల్వేర్ ద్వారా ప్రణీత్ రావు అండ్ టీమ్ ప్రైవేటు వ్యక్తుల ఫోన్ కాల్స్‌ను ట్యాపింగ్ చేసినట్లు విచారణలో తేలింది. కాల్ రికార్డ్స్‌ను హార్డ్‌డిస్కుల్లో ప్లస్ పెన్ డ్రైవ్‌లో సేవ్ చేశారు. ఎస్ఐబీ కంప్యూటర్లలో కొన్ని సాఫ్ట్‌వేర్లు ఇన్‌స్టాల్ చేసిన ప్రణీత్ ఎన్నికలు రోజు ఆ సాఫ్ట్‌వేర్లను డిలీట్ చేసినట్టు విచారణలో తేలింది. ప్రభుత్వం మారిపోగానే ఎస్ఐబీకి చెందిన పలు హార్డ్ డిస్కులను కట్టర్లతో కత్తిరించి, వాటిని అడవిలో పడేసినట్లు ప్రణీత్ విచారణలో చెప్పినట్లు తెలుస్తోంది.

# కాంగ్రెస్ వద్ద రెండు రూపాయలు కూడా లేవు

చేసుకునేందుకు తమ వద్ద డబ్బులు లేకుండా పోయాయని ఏకంగా సోనియా, రాహుల్, ఖర్గే సహా కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల ముందు తమ పార్టీ బ్యాంక్ అకౌంట్లను ఫ్రీజ్ చేసి కేంద్ర ప్రభుత్వం దెబ్బతీస్తున్నారని కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు చేస్తోంది. లోక్‌సభ ఎన్నికల వేళ కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలను కేంద్రం స్తంభింపజేయడం, ఎన్నికల బాండ్ల అంశంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ గురువారం ప్రత్యేకంగా మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే నరేంద్ర మోదీ సర్కారుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. సార్వత్రిక ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసేందుకే ప్రధాని మోదీ తమ పార్టీ బ్యాంక్ అకౌంట్లను ఫ్రీజ్ చేశారని మండిపడ్డారు. ఓ వైపు ఎన్నికలు సమీపిస్తుండగా మరోవైపు కేంద్రం అకౌంట్లు స్తంభింపజేయడంతో డబ్బులు లేక ప్రచారం చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ప్రచారం చేయడానికి పార్టీ అకౌంట్లలో ఉన్న డబ్బులు చాలా అవసరమని ఇప్పుడు కేంద్రం తమ అకౌంట్లను ఫ్రీజ్ చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని అడ్డుకుంటోందని ఆరోపించారు. ఎన్నికల ప్రచారానికి డబ్బులు ఖర్చు చేయలేకపోతున్నామని తమ పార్టీ నేతలు ఎక్కడికీ పంపించలేకపోతున్నామని తెలిపారు. విమానాల్లో ప్రయాణించడం పక్కనపెడితే కనీసం నేతలకు రైలు టికెట్లు కొనడానికి కూడా తమ పార్టీ వద్ద డబ్బులు లేవని రాహుల్ గాంధీ వెల్లడించారు. దేశవ్యాప్తంగా ఉన్న ఓటర్లలో 20 శాతం ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నారని కానీ ప్రస్తుతం కేంద్ర తీసుకున్న చర్యలతో తాము రూ.2 కూడా డబ్బులు ఖర్చు చేయలేని దీనస్థితిలో ఉన్నామని చెప్పారు. తమ బ్యాంకు ఖాతాలను కేంద్రం స్తంభింపజేస్తోందని ఫిర్యాదు చేసినా ఎన్నికల సంఘం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని రాహుల్ గాంధీ వివరించారు. అయితే కేంద్రం చేస్తున్న ఈ పనులు కేవలం కాంగ్రెస్ పార్టీ ఖాతాలను ఫ్రీజ్ చేయడం కాదని భారతదేశ ప్రజాస్వామ్యాన్ని అడ్డుకోవడమనేనని తీవ్ర విమర్శలు చేశారు. ప్రస్తుతం దేశంలో ప్రజాస్వామ్యం అనేదే లేకుండా పోయిందని మండిపడ్డారు. ఎన్నికల్లో పోరాడకుండా కాంగ్రెస్ పార్టీని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఖాతాల్లోని డబ్బులను కేంద్రం బలవంతంగా లాగేసుకుంటోందని సోనియా గాంధీ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీని ఆర్థికంగా దెబ్బతీసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వ వ్యవస్థలను ఉపయోగించుకుని ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఒకవైపు ఎన్నికల బాండ్ల వ్యవహారం మరోవైపు దేశంలోని ప్రధాన ప్రతిపక్షం ఆర్థిక లావాదేవీలపై దాడి జరుగుతోందని సోనియా విమర్శించారు. కేంద్రం ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సమర్థవంతంగా ప్రచారం చేసేందుకు ప్రయత్నిస్తుందని సోనియా తెలిపారు. లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరగాలంటే ఫ్రీజ్ చేసిన కాంగ్రెస్ పార్టీ బ్యాంకు ఖాతాలను అన్‌ఫ్రీజ్ చేయాలని మల్లికార్జున్ ఖర్గే తెలిపారు. తమ పార్టీ అభ్యర్థులు ప్రచారం చేసుకోవడానికి ఇచ్చేందుకు కూడా తమ వద్ద డబ్బులు లేవన్నారు. సరిగ్గా ఎన్నికల సమయం చూసి కాంగ్రెస్ పార్టీని నరేంద్ర మోదీ దెబ్బతీస్తున్నారని ఖర్గే మండిపడ్డారు. ఇక ఎన్నికల బాండ్ల ద్వారా దేశంలో ఏ పార్టీ లబ్ది పొందిందో దేశం మొత్తానికి ప్రస్తుతం తెలిసిపోయిందని కాంగ్రెస్ నేత అజయ్ మాకెన్ ఆరోపించారు. ఇది దేశంలో చాలా తీవ్రమైన అంశమని తెలిపారు.

# ఎన్నికల తర్వాత పొంగులేటి సీఎం అవుతారా.?

తగులుతాయని తన దగ్గర పండ్లు ఉన్నాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట రోజు ఉంటే నంబర్ 2 ఎలా అవుతానని ప్రశ్నించారు. హైకమాండ్ కూడా నేను సీఎం కావాలంటే కొన్ని ఈక్వేషన్స్ చూస్తుంది కదా.! అని ప్రశ్నించారు. నేను సీఎం కావాలని అనుకోవట్లేదు ఆలోచన లేదుని తాను ఎవ్వరికీ టచ్ లోకి వెళ్ళలేదు అదంతా ప్రచారం అన్నారు. మా ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేయదన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ డబుల్ డిజిట్ ఎంపీ సీట్లు గెలవబోతున్నామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ మీద మేము కక్ష పూరితంగా కేసూలు పెడుతున్నామంటున్నారు. అవన్నీ గత ప్రభుత్వంలో వారు అధికార దుర్వినియోగంతో చేసిన తప్పులు అన్ని కనబడుతున్నవి కదా అని ప్రశ్నించారు. జలాశయాల్లో నీరు లేకపోవడం, పంటలు ఎండిపోవడం వంటి ఫోటోలు. వీడియోలు పెట్టి కొన్ని మీడియా సంస్థలు కాంగ్రెస్ ప్రభుత్వం పై నిందలు వేసే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. మా ప్రభుత్వం ఏర్పడింది డిసెంబర్ లో రాబోయే ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని నీటి నిల్వలు ఉంచాల్సిన బాధ్యత వారిపై ఉంది కాని చేయాల్సిన పనులు చేయకుండా భాధ్యత విస్మరించి మాపై రాళ్ళేయడం తగదని మండిపడ్డారు. కాళేశ్వరం ఫలితం ఎవరికి దక్కిందో అందరికి తెలిసిందేనని పొంగులేటి గుర్తు చేసారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో బీఆర్ఎస్ పార్టీకి ఒకటి రెండు ఎంపీ సీట్లు గెలిస్తే గొప్ప అనుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ. మాకు ఎంఐఎం మద్దతు తెలపుతుంది. ఇతర పార్టీల నుండి మా పార్టీలోకి రమ్మని మేం ఎవరిని అడగటం లేదు. వారికై వారు స్వచ్చందంగా వస్తున్నారని గుర్తు చేశారు. మేం ఇంకా గేట్లు ఎత్తలేదని ఎత్తితే వరద ఆగదని చేరికలపై వ్యాఖ్యానించారు. మేం చెప్పిందే చేస్తున్నం. గత పాలకుల అవినీతి మీద పోరాడుతూనే. డిస్టర్బ్ అయిన వ్యవస్థను దారిలో పెడుతున్నామన్నారు. 5ఎకరాలకు రైతు బంధు అని చెప్పినట్టే ఇస్తున్నామన్నారు. జీతాల చెల్లింపుల్లో కొంత ఆలస్యం అయిన మాట వాస్తవమే. ఆ దిశగా పరిష్కారం కోసం పనిచేస్తున్నామన్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులపై కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడేందుకు వెనుకాడబోమమని 14స్థానాలు గ్యారెంటీ గెలుస్తామన్నారు. రెండు సంవత్సరాలు కంటే ఎక్కువగా ఉన్న అధికారులను మొత్తం షిఫ్ట్ చేస్తాం రిజిస్ట్రేషన్ శాఖను ప్రక్షాళన చేస్తామని ధరణి లో మంచి అంశాలు ఉంటే ఉంచి భూమాత పోర్టల్ ను తీసుకొస్తామని ప్రకటించారు.

# బీజేపీ మూడో జాబితా విడుదల

**నియోజకవర్గం - అభ్యర్థి పేరు**

1. చెన్నై సౌత్ - డాక్టర్ తమిళిసై సౌందరరాజన్
2. చెన్నై సెంట్రల్ - వినోజ్ పి. సెల్వం
3. వెల్లూరు - డాక్టర్ ఏ.సీ షణ్ముగం
4. కృష్ణగిరి - సి.నరసింహన్
5. నీలగిరి (ఎస్సీ) - డాక్టర్ ఎల్. మురుగన్
6. కోయంబత్తూరు - కె. అన్నామలై
7. పెరంబలూరు - టీ. ఆర్. పరివేందర్
8. తూత్తుక్కుడి - నైనార్ నాగేంద్రన్
9. కన్యాకుమారి - పొన్. రాధాకృష్ణన్

బీజేపీ తొలి జాబితాలో 195 అభ్యర్థులను ప్రకటించింది. రెండో జాబితాలో 72 మందికి ఛాన్స్ ఇచ్చింది. గురువారం తాజాగా ప్రకటించిన 3వ జాబితాలో కేవలం 9 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. అది కూడా కేవలం తమిళనాడులో లోక్‌సభ స్థానాలకు బీజేపీ అధిష్టానం అభ్యర్థుల పేర్లు ప్రకటించింది. ఓవరాల్‌గా 3 జాబితాలలో కలిపి బీజేపీ 276 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థుల పేర్లను ప్రకటించినట్లయింది. మంత్రి పట్నం మహేందర్ రెడ్డి సతీమణి సునీతా మహేందర్ రెడ్డిని బరిలో నిలిపారు. మల్కాజ్‌గిరి స్థానం నుంచి బీజేపీ తరపున ఈటల రాజేందర్ పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. మరోవైపు.. మల్కాజ్‌గిరి స్థానంలో ఎవరూ బరిలో ఉన్నా, అక్కడ తానే పోటీలో ఉన్నట్లని ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా ప్రకటించిన ఐదుగురు అభ్యర్థుల్లో ముగ్గురు అభ్యర్థులు ఇటీవల బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన వారే కావడం గమనార్హం. ఇక ఇటీవల బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను సికింద్రాబాద్ లోక్ సభ స్థానం నుంచి కాంగ్రెస్ తరఫున ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిపారు. ఇక్కడ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి (బీజేపీ)తో దానం నాగేందర్ (కాంగ్రెస్) అమీతుమీ తేల్చుకోనున్నారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన మరో నేత, చేవెళ్ల సిట్టింగ్ ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి ఈసారి ఆ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలో దిగుతున్నారు. ఆయనకు సైతం హస్తం పార్టీ టికెట్ కేటాయించింది.

# 57 మందితో కాంగ్రెస్ 3వ జాబితా

**కాంగ్రెస్ పార్టీ 3వ జాబితా అభ్యర్థులు**

1) మల్కాజ్‌గిరి - సునీతా మహేందర్ రెడ్డి
2) సికింద్రాబాద్ - దానం నాగేందర్
3) చేవెళ్ల - డాక్టర్ రంజిత్ రెడ్డి
4) నాగర్‌కర్నూల్ - మల్లు రవి
5) పెద్దపల్లి - గడ్డం వంశీకృష్ణ

### బొంతు రామ్మోహన్‌కు నిరాశ

మాజీ మేయర్ బొంతు రామ్మోహన్‌కు మరోసారి నిరాశే మిగిలింది. సికింద్రాబాద్ స్థానం నుంచి ఎంపీ టికెట్ ఆశించిన బొంతు రామ్మోహన్ బీఆర్ఎస్ నుంచి నెల రోజుల కిందటే కాంగ్రెస్ పార్టీలో చేరారు. మల్కాజిగిరి స్థానం నుంచైనా టికెట్ దక్కుతుందని భావించారు. ఈ రెండు స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించడంతో ఆయనకు దాదాపుగా టికెట్ దక్కే అవకాశం లేదని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. పెద్దపల్లి సిట్టింగ్ ఎంపీ వెంకటేశ్ నేత వీరందరి కంటే ముందే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే, కాంగ్రెస్ పార్టీ నుంచి ఆయనకు టికెట్ దక్కలేదు. సీనియర్ నేత, చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి కుమారుడు గడ్డం వంశీకృష్ణకు పెద్దపల్లి లోక్ సభ స్థానం నుంచి టికెట్ కేటాయించారు. మొత్తం 57 మందితో కాంగ్రెస్ పార్టీ మూడో జాబితాను విడుదల చేసింది. కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్‌తో పాటు అరుణాచల్ ప్రదేశ్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరిలోని కొన్ని స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు.

# రేవంత్‌కు కేసీఆర్ కొత్త సవాల్

భావిస్తున్నట్లు సమాచారం. దీంతో మరి కొంతమంది నేతలు గులాబీ పార్టీ నుంచి సీటు ఆశిస్తూ రేసులోకి వచ్చారు.

### మెదక్ బరిలో

అసెంబ్లీ ఎన్నికల్లో నరసాపూర్ టికెట్ ను సునీత రెడ్డి కు ఇవ్వటంతో మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డికి మెదక్ ఎంపీ సీటు ఇస్తామని అప్పట్లో హామీ ఇచ్చారు. అదే విధంగా అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లో చేరిన గాలి అనిల్ కుమార్ కు ఇదే రకమైన హామీ దక్కింది. వీరితో పాటుగా ఆ బీరయ్య యాదవ్, శశిధర్ రెడ్డి తమ అభ్యర్థిత్వలను పరిశీలించాలని కోరుతున్నారు. మెదక్ నుంచి బీజేపీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు పేరు ప్రకటించారు. ఆయన ప్రచారం ప్రారంభించారు.

### కేసీఆర్ బరిలో నిలుస్తారా

ఇదే సమయంలో మెదక్ పార్లమెంటుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా బరిలోకి దిగే అవకాశాలు ఉన్నాయని పార్టీలో ప్రచారం జరుగుతుంది. ప్రస్తుత పరిస్థితుల్లో తానే బరిలోకి దిగితే పార్టీలో ఎన్నికల వేళ జోష్ పెరుగుతుందని కేసీఆర్ భావిస్తున్నారు. దీంతో కాంగ్రెస్ నుంచి అభ్యర్థి ఎవరనేది ఖరారు అయిన తర్వాత తుది నిర్ణయం వెలువడే అవకాశం కనిపిస్తుంది. మూడు పార్టీలకు హోరాహోరీగా మారిన ఈ పార్లమెంట్ ఎన్నికల సమరంలో కేసీఆర్ బరిలో నిలుస్తారా లేక మెదక్ సీటు మరొకరికి కేటాయిస్తారా అనేది ఒకటి రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం కనిపిస్తుంది.

# బొజ్జలకు మద్దతు పలకలేదు

## - ఎస్సీవీ నాయుడు

**శ్రీకాళహస్తి** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గ తెదేపా అభ్యర్థి బొజ్జల సుధీర్ కి నా మద్దతు ప్రకటించలేదు అంటు శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు స్పష్టం చేశారు. అందరి దగ్గర సుధీర్ రెడ్డి వెళ్లి నేను ఎస్సీవీ అన్న కలిసిపోయామని పచ్చి అబద్ధం చెప్తున్నాడు ఎవరు నమ్మకండి నేను ఎవరితో కలవలేదని తేల్చి చెప్పారు. సుధీర్ రెడ్డి నాయకత్వాన్ని వ్యతిరేకిస్తూ నా మద్దతుదారులతో కలిసి చంద్రబాబు నాయుడుకి కూడా మరోసారి సర్వే నిర్వహించి శ్రీకాళహస్తిలో ప్రజాబలం ఉన్న నాకే ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని కోరడం జరిగిందని ఎస్సీవి.నాయుడు తెలిపారు.

# ఎనిమిది లక్షల నగదు స్వాధీనం

**మేడ్చల్** మేడ్చల్ జిల్లా ఘట్ కేసర్ లో ఎన్నికల కోడ్ దృష్ట్యా ఘట్ కేసర్ పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. ఐదు వాహనాలలో ఎలాంటి ఆధారాలు చూపని సుమారు ముప్పై ఏడు లక్షల నగదు స్వాదీనం చేసుకున్నారు. నగదును మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గ్రీవెన్స్ కమిటీ సెల్ అధికారులకు అప్పగించారు.

# స్నాక్స్ షాపులో పేలిన సిలిండర్

**రంగారెడ్డి** వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని రైతుబజార్ సమీపం లో ఉన్న ఒక స్నాక్స్ షాప్ లో గ్యాస్ సిలిండర్ పేలడం తో ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. స్థానికులు మంటలను అర్పే ప్రయత్నం చేసిన అదుపులోకి రాకపోవడం అప్పటికే పక్కన ఉన్న మరో బ్యాగ్స్ షాప్ కి స్వల్ప మంటలు తాకడం జరిగింది, ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు, ఈ ఘటన లో ఎవ్వరికీ ఎలాంటి గాయాలు అవ్వలేదని కేవలం ఆస్తినష్టం జరిగిందని తెలిపారు పోలీసులు.

# భద్రాచలం బ్రిడ్జి మీద నుంచి దూకి ఆత్మహత్య

**భద్రాద్రి కొత్తగూడెం** భద్రాచలం బ్రిడ్జి మీద నుంచి దూకి ఒక యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. భద్రాచలం వైపు నుంచి 16 పిల్లర్ దగ్గర ఈ సంఘటన జరిగింది. మృతుడు బ్లాక్ కలర్ పల్సర్ పై వచ్చినట్లు సమాచారం. ఈ ఘటన చూసేందుకు వాహనదారులు బ్రిడ్జిపై నిలిచిపోవడంతో ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది. ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తి పాల్వంచ కెటిపిఎస్ ఉద్యోగి గా గుర్తించారు.

# రాడిసన్ డ్రగ్స్ కేసులో నిందితుడు అరెస్ట్

**హైదరాబాద్ :** డిసన్ హోటల్ కేంద్రంగా సాగిన డ్రగ్స్ సరఫరా కేసులో పోలీసులు పురోగతి సాధించారు. ఇద్దరు కీలక నిందితులు సయ్యద్ అబ్దుల్ రెహ్మాన్, నరేంద్ర శివనాథ్ ను అదుపులోకి తీసుకున్నారు. రాడిసన్ హోటల్ లో డ్రగ్స్ సరఫరాపై ఫిబ్రవరి 25న కేసు నమోదైంది. ఈ ఇద్దరూ నిందితులు డ్రగ్స్ సరఫరా చేశారని పోలీసులు గుర్తించారు. రెహ్మాన్ పై 6 కేసులున్నాయి. అతడు 3 ఏళ్లుగా పరారీలో ఉన్నాడు. తాజాగా రెహ్మాన్ తోపాటు నరేంద్ర శివనాథ్ ను మదాపూర్, గచ్చిబౌలి ఎస్వోటీ పోలీసులు పట్టుకున్నారు.

నిందితుల నుంచి రూ. కోటి విలువైన కారు, 7 ఫోన్లు, 11 గ్రాముల ఎండీఎంఏను స్వాధీనం చేసుకున్నామని మాదాపూర్ డీసీపీ వినీత్ ప్రకటించారు. కొకైన వినియోగించిన వ్యక్తుల రక్త నమూనాలను మెడికల్ టెస్టులకు పంపామని తెలిపారు. నిందితులకు క్రొమొటోగ్రఫీ టెస్ట్ చేయించేందుకు కోర్టు పర్మిషన్ కోసం వెయిట్ చేస్తున్నామని చెప్పారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సయ్యద్ అబ్దుల్ రెహ్మాన్ హైదరాబాద్ ముషీరాబాద్ ప్రాంతానికి చెందిన వాడు. 2021 డ్రగ్స్ వ్యవహారాల ప్రారంభించాడు. ఈ సమయంలోనే హైదరాబాద్ కే చెందిన ఉస్మాన్ తో జతకట్టాడు. ఉస్మాన్ డ్రగ్స్ కోసులో ప్రస్తుతం గోవా కొల్వాలే జైలులో ఉన్నాడు. జైలు నుంచి కూడా అతడు డ్రగ్స్ దందా చేస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయి. ఉస్మాన్ ద్వారానే రెహ్మాన్ డ్రగ్స్ హైదరాబాద్ కు తెప్పించేవాడని పోలీసుల గుర్తించారు. ఉస్మాన్ డ్రగ్స్ ను ఢిల్లీకి కూడా సరఫరా చేయించేవాడని నిర్ధారించారు. రెహ్మాన్ అనుచరుడు ఢిల్లీకి చెందిన నరేంద్ర శివనాథ్ ఆ డ్రగ్స్ ను తీసుకుచ్చేవాడని తేలింది. రెహ్మాన్ , శివనాథ్ కలిసి ముంబై, బెంగళూరు, హైదరాబాద్ లో డ్రగ్స్ అమ్మేవారని గుర్తించారు. ఈ నెట్ వర్క్ నడిపేందుకు మొత్తం 15 మందిని పెట్టుకున్నారని పోలీసుల విచారణలో తేలింది. పబ్స్ నే టార్గెట్ చేస్తూ రెహ్మాన్ తన డ్రగ్స్ దందా సాగించాడు. యువతకు డ్రగ్స్ అమ్మేవారు.

ఈ సమయంలో సయ్యద్ అబ్దుల్ రెహ్మాన్ పై హైదరాబాద్, సైబరాబాద్ కమిషనరేట్ల పరిధిలో 6 కేసులు నమోదయ్యాయి. అలాగే డ్రగ్స్ బానిసైన ఓ యువతితో ఈ దందా చేయించిన వ్యవహారంలో రెహ్మాన్ పై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది.

రాడిసన్ హోటల్ లో మంజీరా గ్రూప్ డైరెక్టర్ గజ్జల వివేకానంద, ఆ గ్రూప్ మాజీ ఉద్యోగి సయ్యద్ అబ్బాస్ అలీ జాఫ్రీ డ్రగ్స్ పార్టీ నిర్వహించారని పోలీసుల దర్యాప్తులో తేలింది. వారిని అదుపులోకి తీసుకుని పోలీసులు ప్రశ్నించారు. అత్తాపూర్ కేఫ్ రెస్టారెంట్ లో పనిచేస్తున్ మీర్జా వహీద్ బేగ్ డ్రగ్స్ పంపించాడని వారు తెలిపారు. మీర్జాను పోలీసుల ప్రశ్నించడంలో అసలు లింకు బయటపడింది. ఈ నేపథ్యంలో కీలక సూత్రధారులు రెహ్మాన్ , శివనాథ్ లను పోలీసులు అరెస్ట్ చేశారు

# సైతాన్ విజయంపై జ్యోతిక ఆనందం




దక్షిణాది కథానాయిక జ్యోతిక 25 ఏళ్ల తర్వాత బాలీవుడ్‌లో చేసిన సినిమా 'సైతాన్'. ఇందులో ఆమెతో పాటు అజయ్‌దేవగణ్ , ఆర్.మాధవన్ కీలక పాత్రల్లో నటించారు. వికాశ్ భల్ దర్శకత్వం వహించిన ఈ సినిమా మార్చి 8న విడుదలై మంచి వసూళ్లు రాబడుతోంది. బాక్సాఫీస్ వద్ద 150 కోట్ల మైలురాయిని అధిగమించిందని ట్రేడ్ వర్గాల సమాచారం. ఈ సినిమా విజయం సందర్భంగా నటి జ్యోతిక ఇన్‌స్టాగ్రామ్‌లో చిత్రబృందంతో ఉన్న వీడియో షేర్ చేస్తూ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. 'శితాన్ అంచనాలు నిజం చేస్తూ విజయం సాధించింది. చిత్రబృందానికి అభినందనలు. కొన్ని సినిమాలు గమ్యస్థానాలు మాత్రమే. కాన్గీ ÷తాన్ జ్ఞాపకాలు, సృజనాత్మకత, ప్రతిభ ముఖ్యంగా చిరకాల స్నేహితులతో చేసిన ప్రయాణం. ఇంత గొప్ప చిత్రంలో భాగం అయినందుకు సంతోషంగా ఉంది. నిర్మాణ సంస్థలు అజయ్‌దేవగణ్ ఫిల్మ్స్, పనోరమా స్టూడియోస్, జియో స్టూడియోస్‌కు కృతజ్ఞతలు అని జ్యోతిక పేర్కొన్నారు. కబీర్(అజయ్ దేవగణ్) తన కుటుంబంతో కలిసి సరదాగా గడిపేందుకు ఫామ్‌హౌస్‌కు వెళ్తాడు. దారి మధ్యలో దాబా వద్ద వనరాజ్ (ఆర్. మాధవన్) పరిచయమవుతాడు. అయితే అదేరోజు రాత్రి కబీర్ ఫామ్‌హౌస్‌కు వచ్చి ఫోన్ ఛార్జింగ్ అయిపోయిందని ఛార్జర్ కావాలని అడుగుతాడు. అలా ఆ ఇంట్లోకి ప్రవేశించిన వనరాజ్, కబీర్ కుమార్తె జాన్వీ(జాంకీ)ని హిప్నటైజ్ చేస్తాడు. అప్పటి నుంచి వనరాజ్ ఏం చెబితే జాన్వీ అదే చేస్తుంది. ఈ వనరాజ్ ఎవరు కబీర్ కుటుంబాన్ని ఎందుకు లక్ష్యంగా చేసుకున్నాడు? అతని బారిన పడిన జాన్వీని కాపాడటానికి కబీర్ కుటుంబం ఏం చేసింది?..తదితర అంశాలతో ఈ సినిమాను తెరకెక్కించారు.

# శ్రీవారి దర్శనం అంటే ఎంతో ఇష్టం

## - అందుకే మోకాళ్లతో నడిచి వెళ్లాను

## - నటి జాన్వీకపూర్ వెల్లడి



శ్రీదేవి కుమార్తె, బాలీవుడ్ యువనటి జాన్వీకపూర్ కు దైవభక్తి మెండు. తరచూ ఆమె తిరుమల సందర్శిస్తుంటారు. తన పుట్టినరోజును పురస్కరించుకుని మార్చి 6న స్నేహితులతో కలిసి తిరుమల స్వామి సేవలో పాల్గొన్నారు. దీనికి సంబంధించిన ఓ వీడియోను ఒరీ తాజాగా నెటిజన్లతో పంచుకున్నారు. తిరుమల టూర్ ఎలా జరిగిందో అందులో తెలియజేశారు. ఆమెతోపాటు స్నేహితులు శిఖర్ పహారియా, ఒరీతో కలిసి అలిపిరి నుంచి కాలి నడకన శ్రీవారి సన్నిధి చేరుకున్నారు. మధ్యలో మోకాళ్ల పర్వతం దగ్గర ఆమె కొంతదూరం మోకాళ్లపై నడిచారు. తదుపరి స్వామిని దర్శించుకున్నారు.
ఈ విషయాన్ని జాన్వీ స్నేహితులు శిఖర్, ఒరీ ఇన్ స్టాగ్రామ్ వేదికగా ఓ వీడియో ద్వారా చెప్పారు. తిరుమల అడ్వెంచర్ టూర్ ఎలా జరిగిందో అందులో తెలియజేశారు.చెన్నైలోని జాన్వీ నివాసం నుంచి కారులో మూడు గంటలు ప్రయాణించి తిరుపతి చేసుకున్నామన్నారు. అనంతరం జాన్వీ బంధువులతో కలిసి నడక దారిన తిరుమల చేరుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జాన్వీ మాట్లాడుతూ 'ఇప్పటికి 50సార్లు తిరుమల వచ్చి శ్రీవారిని దర్శించుకున్నానని, ఈ దేవాలయం అంటే తనకు ఎంతో ఇష్టమని జాన్వీ చెప్పారు. రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు తెరకెక్కిస్తోన్న చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా కనిపించనున్న విషయం తెలిసిందే. బుధవారం ఈ సినిమా అట్టహాసంగా ప్రారంభమైంది. పూజా కార్యక్రమం అనంతరం జాన్వీకపూర్, ఆమె తండ్రి బోనీ కపూర్, ఇతర చిత్రబృందం రామ్‌చరణ్ నివాసంలో సందడి చేశారు. చరణ్‌తో సరదాగా మాట్లాడారు. దీనికి సంబంధించిన ఫొటోలను జాన్వీ ఇన్‌స్టాలో షేర్ చేశారు.

# యాక్షన్ నేపథ్యంలో తలకోన మూవీ



అక్షర క్రియేషన్ పతాకంపై నగేష్ నారదాసి దర్శకత్వంలో దేవర శ్రీధర్ రెడ్డి నిర్మాతగా అప్సరా రాణి ప్రధాన పాత్రలో రూపొందిన సస్పెన్స్ థ్రిల్లర్ చిత్రం 'తలకోన'. ఈ చిత్రం అన్ని హంగులు పూర్తి చేసుకుని మార్చి 29న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్రయూనిట్ హైదరాబాద్ ఫిల్మ్ ఛాంబర్‌లో బుధవారం ప్రీ రిలీజ్ వేడుక ను నిర్వహించింది. నిర్మాతలు రామసత్యనారాయణ, సాయి వెంకట్, డిఎస్ రావు.. హీరో రమాకాంత్, డిస్ట్రిబ్యూటర్ పార్ధు రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని యూనిట్‌కు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. మా హీరోయిన్ అప్సరా రాణి ఇప్పటివరకు చేయని వెరైటీ కథ ఇది. అవుట్ అండ్ అవుట్ యాక్షన్ నేపథ్యంలో సాగే ఈ కథాంశం మొత్తం ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో ఉండబోతోంది. అయితే ఫారెస్ట్ అనగానే కేవలం ప్రకృతి అందాలే కాదు.. అందులో ఇంకో కోణం కూడా ఉంటుందని చూపించాం. అదే విధంగా పాలిటిక్స్, మీడియాను సైతం మిక్స్ చేసి చూపించడం జరిగింది. అందుకు తగ్గ టీమ్‌ను, టెక్నికల్ టీమ్‌ను కూడా సినిమాకు తీసుకోవడం జరిగింది. ఈ సస్పెన్స్ థ్రిల్లర్‌ని మార్చి 29న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నాం.. ప్రేక్షకులు ఆదరిస్తారని ఆశిస్తున్నానని అన్నారు. దర్శకుడు నగేష్ నారదాసి మాట్లాడుతూ.. అప్సరా రాణిని చూస్తే కశ్మీర్ యాపిల్‌లా కనిపిస్తుంది. కానీ ఈ సినిమాలో తను కశ్మీర్ మిర్చిలా నటించింది. వెరైటీ స్టోరీ ఇది. షూటింగ్ తలకోనలో అద్భుతంగా జరిగింది. మా సినిమా తప్పక విజయం సాధిస్తుందని ఆశిస్తున్నాను. మా లాంటి చిన్న సినిమాలకు సరైన షోస్ ఇచ్చి సినిమాలను బ్రతికించాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నానని తెలిపారు. హీరోయిన్ అప్సరా రాణి మాట్లాడుతూ.. నా కెరీర్‌లో ఈ చిత్రం డెఫినెట్‌గా ఓ మైలురాయిగా నిలుస్తుంది. నేను ఇంత వరకు చేయన్గ ÷ట్స్ ఈ చిత్రంలో చేయడం జరిగింది. మాస్ అండ్ క్లాస్ ఆడియన్స్‌కు కావలసిన అన్ని అంశాలు ఈ చిత్రంలో ఉన్నాయి. కచ్చితంగా ఈ సినిమా హిట్ అవుతుందని ఆశిస్తున్నానని తెలిపారు.



# రామ్‌చరణ్ మూవీలో విలన్‌గా సంజయ్

రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో కొత్త సినిమా బుధవారం పూజా కార్యక్రమాలతో పట్టాలెక్కింది. ఈ చిత్రానికి సంబంధించి ఓ ఆసక్తికర విషయం నెట్టింట వైరల్‌గా మారింది. బాలీవుడ్‌కు చెందిన ప్రముఖ నటుడు సంజయ్‌దత్ ప్రతినాయకుడిగా కనిపించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయంపై ఇప్పటికే చిత్రబృందం ఆయన్ని సంప్రదించినట్లు సమాచారం. కథ, తన పాత్ర పవర్‌ఫుల్‌గా ఉండటంతో ఆయన ఓకే అన్నారని కథనాలు వెలువడుతున్నాయి. దీనిపై ఎటువంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

మరోవైపు, 'కేజీయఫ్ 2', 'లియో'లో సంజయ్ విలన్‌గా కనిపించారు. ఆయా చిత్రాలతో ఆయన తెలుగువారికీ చేరువయ్యారు. ప్రస్తుతం రామ్ నటిస్తోన్న 'డబుల్ ఇస్మార్ట్'లో కీలకపాత్ర పోషిస్తున్నారు. 'ఉప్పెన' తర్వాత బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తోన్న చిత్రమిది.

స్పోర్ట్స్ డ్రామాగా... గ్రామీణ నేపథ్యంలో సాగే కథతో ఇది సిద్ధం కానున్నట్లు తెలుస్తోంది. రామ్‌చరణ్‌కు జోడీగా జాన్వీకపూర్ కనిపించనున్నారు. శివరాజ్‌కుమార్ కీలకపాత్ర పోషిస్తున్నారు. రెహమాన్ స్వరాలు అందించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు కలిసి నిర్మిస్తున్నాయి. త్వరలోనే రెగ్యులర్ షూట్ మొదలుకానుంది. రామ్‌చరణ్ ప్రస్తుతం 'గేమ్ ఛేంజర్' పనుల్లో బిజీగా ఉండగా, 'దేవర' కోసం జాన్వీ వర్క్ చేస్తున్నారు.

# రెండు చిత్రాలను లైన్‌లో పెట్టిన సూర్య

ఈ యేడాది హీరో సూర్య నటించే రెండు చిత్రాలు ప్రేక్షకుల ముందుకురానున్నాయి. వీటిలో ఒకటి 'కంగువ'. చిరుత్తై శివ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటోంది. ప్రస్తుతం చివరి దశ నిర్మాణ పనులను శరవేగంగా జరుపుకుంటోంది. ఈమూవీని జూన్‌లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఆ తర్వాత సుధా కొంగర దర్శకత్వంలో సూర్య నటించే 43వ చిత్రం తెరకెక్కనుంది. ఈ సినిమాకు 'పురనానూరు' అనే టైటిల్‌ను ఖరారు చేయగా, జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందించనున్నారు.సూర్య – సుధ కొంగర కాంబినేషన్‌లో వచ్చిన 'సూరరైపోట్రు' ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే, ఈ ప్రాజెక్టు మాత్రం కాస్త ఆలస్యంకానుం దని హీరో సూర్య అధికారికంగా వెల్లడించారు. అయినప్పటికీ ఈ యేడాది ఆఖరునాటికి ఈ సినిమా థియేటర్లలోకి వస్తుందని కోలీవుడ్ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ నిర్మాణ పనులు జరుపుకుంటోంది. అలాగే, హిందీలో కూడా సూర్య నటించే 'కర్ణ' ప్రాజెక్టును కూడా పూర్తి చేయాలన్న ఆలోచనలో సూర్య ఉన్నారు. కాగా.. 'కంగువ' మూవీ టీజర్‌ను మంగళవారం విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ టీజర్ మంచి స్పందనను రాబట్టుకుంటూ.. సినిమాపై క్రేజ్‌ని పెంచేస్తోంది. సూర్య కెరీర్‌లో మరో వైవిధ్య చిత్రంగా ఈ 'కంగువ' నిలుస్తుందనే ఫీల్‌ని ఈ టీజర్ కలిగిస్తోంది. అందుకు నిదర్శనం.. ఈ టీజర్ విడుదలై రెండు రోజులు అవుతున్నా..ఇంకా టాప్‌లోనే ట్రెండ్ అవుతుండటం.

# లంబసింగి దివి అందాల ఆరతబోత



తెలుగు రియాలిటీ షో బిగ్ బాస్ ఇంట్లోకి వెళ్లిన తరువాత నటి దివికి మంచి పేరు ప్రఖ్యాతులు వచ్చాయి. మెగాస్టార్ చిరంజీవి దివికి ప్రసంశలు ఇవ్వటమే కాకుండా, బిగ్ బాస్ షో్గ ÷నైల్ కి ప్రత్యేక అతిథిగా హాజరయి దివికి తన చిత్రంలో ఒక మంచి పాత్ర ఇస్తాను అని అన్నారు. తాను అన్నమాటకి తిరుగులేదని అందుకు తన సినిమా 'గాడ్ ఫాదర్' లో దివికి ఒక మంచి పాత్ర కూడా ఇచ్చారు. ఆ సినిమా తరువాత దివి చిన్న చిన్న పాత్రలు చేస్తూ ఈమధ్యనే విడుదలైన 'లంబసింగి' అనే సినిమాలో కథానాయిక పాత్ర పోషించింది. ఈ సినిమా అరకు దగ్గర వున్న లంబసింగి గ్రామ నేపథ్యంలో వచ్చిన సినిమా.

ఇందులో దివి ఆ వూర్లో ప్రజలందరికీ చేదోడు వాదోడుగా ఉంటూ, సహాయం చేస్తూ, ప్రజల తరపున ప్రశ్నిస్తూ తన తండ్రితో అదే వూర్లో జీవనం సాగించే పాత్ర. అదే వూరికి కొత్తగా కానిస్టేబుల్ ఉద్యోగంలో జాయిన్ అయిన ఒక అబ్బాయి దివిని చూసిన మొదటి క్షణంలోనే ప్రేమించేస్తాడు, ఆమెనే పెళ్లి చేసుకోవాలని అనుకుంటాడు. ఆమె సాధారణ యువతి, ఆమె ఆ వూర్లో ప్రజలకి తన వంతు సాయం చేస్తూ, ముఖ్యంగా వైద్యంలో అక్కడ ఆసుపత్రిలో సేవలు చేస్తూ ఉంటుంది అనుకుంటాడు. ఆ కానిస్టేబుల్ పనిచేస్తున్న ఆ వూరు పోలీసు స్టేషన్ పై ఒకరోజు నక్సలైట్స్ వచ్చి దాడిచేసి స్టేషన్ లో వున్న తుపాకులను పట్టుకొని పారిపోతారు. అప్పుడు డ్యూటీలో లో ఆ కుర్ర కానిస్టేబుల్ వాళ్లలో దివి ఉండటం చూసి షాకవుతాడు. సాధారణంగా, మామూలుగా కనిపించే యువతీ ఒక నక్సలైట్ అని తెలుసుకొని, అతను ఏమి చేసాడు, చివరికి ఏమైంది అనేది ఆ సినిమా కథాంశం. దివి పాత్రలో రెండు వైవిధ్యమైన కోణాలున్నాయి. ఈ సినిమాలో ఆమె మేకప్ ఏమీ లేకుండా నటించడమే కాకుండా, తన నటనతో అందరినీ మెప్పించింది, ప్రశంశలు కూడా పొందింది. ముఖ్యంగా నక్సలైట్ గా దివి చేసిన పాత్ర అందరినీ మెప్పిస్తుంది.కథానాయిక గా ఎదిగిన దివికి ఈ 'లంబసింగి' సినిమాతో ఇంకా మంచి పాత్రలు వస్తాయని అనుకుంటున్నారు. ఆమె తన సాంఘీక మాధ్యమంలో పెట్టిన తన ఫోటోలు. సాగర తీరంలో తన అందాలను ప్రదర్శిస్తూ వున్న ఫోటోలను ఆమె పోస్ట్ చేసింది. ఆ ఫోటోలకి నెటిజన్స్ కామెంట్స్ కూడా బాగా ఇస్తున్నారు. ఒక నెటిజెన్ అయితే 'దివి లో పుట్టల్సింది దారి తప్పి భువి లో పుట్టినవే నువ్వు' అని ఒక కామెంట్ పెట్టారు. దివి చీరలో తన అందాలను సముద్ర తీరంలో ప్రదర్శించిన ఫోటోలను అభిమానుల కోసం పెట్టారు, అవి ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.

# పార్టీలు మారడం దోచుకోవడం కోసమేనా.?

## వచ్చే వాళ్లకు లేకున్నా చేర్చుకునే వాళ్లకైనా ఉండాలి కదా.?

(పురాణం సురేష్- ప్రశ్న న్యూస్)

బేసిగ్గా ప్రతి పార్టీలో చెంచ గాళ్లు ఉంటారు, ముఖ్యంగా రాజకీయాలల్లో వాళ్ల రాజ్యమే నడుస్తుంది. నాయకులను నిత్యం పొగడ్తలతో ముంచే ఎత్తుతారు దాని, చాటున వాళ్ల పనులన్నీ చక్క పెట్టుకొని అక్రమాలను సక్రమంగా చేసుకొని,ప్రభుత్వ భూములను, స్కీమ్ లను మింగి మింగేస్తారు కేటుగాళ్లు, సిగ్గు లేదంటూ చి, చి అంటూ ప్రజలు చీదరించుకుంటున్నారు.



### మీరు పార్టీలు మారుతారా.?

పనికిమాలిన వాళ్ళ రా, సామాన్య కార్యకర్తల నడ్డి విరిచి అర్హులైన ప్రజల గొంతు నొక్కి,మిమ్మల్ని నమ్మి మీకు ఆ పార్టీ దళిత బంధు ఇచ్చి మిగతా దళితులను దగా చేసే ,బిసి బంధు మీకిచ్చి మా బహుజనుల అందరికీ అన్యాయం చేసే ముఖ్యమంత్రి సహాయ నిది మీ చుట్టాలకే అందించి, అర్హులకు గుండు గీసి కళ్యాణ లక్ష్మి ,షాదీముభారక్ లో కమీషన్లు తీసుకుంటూ పేదల భూముల జులుం చేసి లాక్కొని కబ్జాలు చేసిన,ఆ పెద్దమనిషి ముందుండే కాపాడే,భూముల రికార్డులన్నీ మారిపోయే, పేదల బతుకు మరింత దుర్భరం ఆయే, ప్రత్యర్థులపై దొంగ కేసులు పెట్టించి, మీకు అడ్డు తొలగించుకుంటిరి.ఇసుక, టిప్పర్లు సారు పేరు చెప్పుకుని అక్రమ రవాణా చేస్తిరి,అడ్డొచ్చిన అధికారిని బెరింపులకు గురి చేస్తిరి,నకిలీ వైద్యం చేసి నట్టేట ముంచితిరి,చైన్ లింక్ బిజినెస్ చేసి, ప్రజల డబ్బులు అన్ని దొచుకుంటిరి,మీకు బ్రతుకు ఇచ్చిన ఆ రాజకీయ పార్టీని వదిలి అధికార పార్టీకి వలస పోతున్నారు, గతంలో అధికారంలో ఉన్నప్పుడు దేవుడు అన్న సారు ఇప్పుడు మీకు దెయ్యం అయ్యిండా గుడి అన్న పార్టీ ఆఫీసు మీకు శిథిలంలా కనపడుతుందా.

### పార్టీల మార్పు దోచుకోవడం కోసమేనా.?

ఎందుకు ఈ పార్టీల మార్పు మరలా దోచుకోవడం కోసమేనా ఈ పార్టీని నిండా ముంచింది చాలదు అని, తిన్నది చాలదు
అని,బరితెగించి అవినీతి అక్రమాలు చేసింది చాలదా, నీకు కొమ్ము కాసి, నీకోసం ఎన్నో పాపలలో పాలుపంచుకున్న ఆ సారు ను నయవంచన చేయడం అధికారంలో లేనంత మాత్రాన మీ పార్టీని వదిలి వేరే పార్టీ లోకి వెళ్లడం న్యాయమేనా, ఓ భజన జీవి,విలువలు, విశ్వాసం, నీతి నిజాయితీ అనేది లేకపాయె వీళ్లు వస్తూనే ఉంటారు, చేర్చుకునే వాళ్ళైనా ఆలోచించి అడుగు వేయండి భవిష్యత్ తరానికి మంచి రాజకీయాలు అందిద్దాం.

### గమనిస్తున్న జగిత్యాల నియోజకవర్గ ప్రజలు

ఇటీవల కాలంలో జగిత్యాల నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీలో చేరే బిఆర్ఎస్ నాయకులను చూస్తే కంపరం పుట్టిస్తుంది అని,ఇన్ని రోజులు బిఆర్ఎస్ పార్టీలో ఉంటూ అందిన కాడికి దోచుకొని సెటిల్మెంట్లు చేస్తూ పేద ప్రజలను పీడిస్తూ టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేని సంకనేత్తుకొని తిరుగుతూ ఉండే నాయకులే మరల తిరిగి కాంగ్రెస్ గూటికి రావడం చూసి జగిత్యాల ప్రజలు అసహ్యించుకుంటున్నారు. నాయకులు అనేవారు ప్రజలకు సేవ చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలి కానీ వారి వారి అవసరాల కోసం పార్టీలు మారుతూ రాజకీయాన్ని దిగజార్చుతున్నారని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఇకనైనా బిఆర్ఎస్ నాయకులను చేర్చుకునే పార్టీలు ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# చెరువుని మింగిన తిమింగలాలు.?

- భద్రాచలంలో చెరువులు మాయం
- సర్వే నెం 111/5 లో చెరువు హాంఫట్
- ఏజెన్సీలో రియల్ ఎస్టేట్ మాఫియా
- చెరువు భూములు అమ్ముకున్నారు. ఇండ్లు కట్టుకున్నారు
- రాజకీయ నేతలా 'హస్తం'
- సహకరించిన ఓ రెవెన్యూ అధికారి.?
- కలెక్టర్ చెరువులను, ప్రభుత్వ భూములను కాపాడండి






**భద్రాచలం(ప్రశ్న న్యూస్)** దేశానికి పల్లెలే పట్టుకొమ్మలయితే, ఆ పల్లెలకే పట్టుకొమ్మలుగా నిలిచేవి పల్లెలోని చెరువులు, కుంటలు. కొన్ని చెరువులు ప్రకృతి వలన సహజ సిద్ధంగా ఏర్పడితే, మరికొన్ని చెరువులు మానవ అవసరాల కోసం నిర్మితం చేయడం జరిగింది. పూర్వకాలంలో ప్రతి గ్రామానికి ఓ చెరువు ఉండేది. ఆ చెరువులలో కొన్నింటిని కొంతమంది తమ భూములలో ఏర్పాటు చేసుకొనగా, మరికొన్ని చెరువులను ప్రభుత్వాలే తవ్వించడం జరిగింది. తమ పొలాల్లో ఏర్పాటు చేసుకున్న చెరువులను వారి సొంత పంట పొలాలకు వినియోగించుకోనేవారు. ప్రభుత్వ భూములలో ఏర్పాటు చేసిన చెరువులను ఆ గ్రామ 1పరిధిలోని పొలాలకు, ఇతర అవసరాలకు ప్రజలందరూ వినియోగించుకునేవారు. కొన్ని చెరువులలో చేపలు పెంచుకొని జీవనం సాగించడం జరుగుతుండేది. చెరువులు, కుంటలు పల్లెలో, పట్టణాలలో విధిగా ఏర్పాటు చేసుకునేవారు. కాకతీయుల కాలంలో గొలుసుకట్టు చెరువులను నిర్మించి ఒక చెరువు నుండి మరో చెరువుకు నీరు నింపి సాగు, తాగు నీటి అవసరాలకు ఏర్పాటు చేసుకునేవారు. కొన్ని వందల సంవత్సరాలుగా ప్రజలకు, జీవరాశులకు అనేక విధాలుగా ఉపయోగపడ్డ చెరువులు, కుంటలు నేడు ఆక్రమణకు గురవుతూ చెరువులు అనేవి కనిపించకుండా పోవడం విచారించదగ్గ విషయం. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో అనేక చెరువులు ఆక్రమణలకు గురవుతున్నా, కొంతమంది రాజకీయ నాయకులు ప్రభుత్వ చెరువు భూములను, కుంటలను కబ్జా చేస్తున్న సంబంధిత రెవెన్యూ అధికారులు పట్టించుకోకుండా వారికి సహకరిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. భద్రాచలం పట్టణంలోని శాంతినగర్ కాలనీలోని సర్వే నెంబర్ 111/5 లో 4.3800 ఎకరాల విస్తీర్ణంలో ప్రభుత్వ చెరువు ఉండేది. 2021 - 22 వ సంవత్సరములో ఈ చెరువుపై కొంతమంది రాజకీయ ముఠా నాయక తిమింగలాల కన్ను పడటంతో ఆ చెరువుకు ముప్పు మొదలైంది. అనుకున్నదే తడువుగా ఓ రెవెన్యూ అధికారి అండదండలతో సుమారు 3 ఎకరాలకు పైగా చెరువు భూమిని కబ్జా చేశారనేది బహిరంగ రహస్యం. ఈ చెరువు కబ్జా కహానీలో పలు రాజకీయ పార్టీల హస్తం ఉందనే వాదనలు ఉన్నాయి. చెరువు కబ్జా చేస్తున్నారనే వార్త అప్పట్లో పలు పత్రికలలో వచ్చిన, అప్పటి అధికార పార్టీలోని పెద్దనాయకుడి అండదండలతో, ప్రతిపక్ష నాయకుని ఆధ్వర్యంలో విజయవంతంగా భూ కబ్జాని అనుకున్నంతవరకు అమలు చేశారు. భద్రాచలం పట్టణంలో ఎక్కడ ఖాళీ జాగా కనపడ్డ ఆ జాగ మీద కన్నేసి విచ్చలవిడిగా కబ్జాలు చేయడం, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు నిర్వహించడం ఆనవాయితీగా మారింది. గతంలో ఎందుకు పనికిరాని వారిగా పేరొందిన వ్యక్తులు నేడు కబ్జాల పుణ్యమా అని కోట్లాది రూపాయలు సంపాదించుకుంటున్నారు. విలాసవంతమైన జీవితాన్ని జీవిస్తూ ప్రభుత్వ భూముల అమ్మకం ద్వారా వచ్చిన సొమ్ముతో పట్టణాలలో వ్యాపారం నిర్వహించుకుంటూ మూడు పువ్వులు ఆరు కాయలుగా దినదినం దేదీప్యమానంగా వెలిగిపోతున్నారు. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో ఎటువంటి రియల్ ఎస్టేట్ వ్యాపారం, అక్రమ నిర్మాణాలు, బహుళ అంతస్తుల నిర్మాణాలు చేయకూడదని నిబంధనలు ఉన్న అవేమీ పట్టించుకోకుండా వారి ఇష్టా రాజ్యాంగ ప్రవర్తిస్తున్నారు. భూకబ్జాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలపై అప్పట్లో మావోయిస్టు పార్టీ సైతం కొంతమంది భూ ఖబ్జా నాయకుల పేర్లను బయటపెట్టి హెచ్చరిక కూడా చేయడం జరిగింది. అయినప్పటికీ ఎటువంటి అడ్డు అదుపు లేకుండా భయపడకుండా ఓ మాజీ మంత్రి అనుచర వర్గం అండదండలతో చకచక చక్కపెట్టేశారు. చెరువులను కాపాడి పచ్చని పంట పొలాలకు నీరు అందించడం, జీవరాశులకు ఉపయోగపడే విధంగా అందుబాటులో ఉండాల్సిన చెరువులు ఆసాతం కబ్జాకు గురవుతున్న ఏ ఒక్క అధికారి పట్టించుకోకుండా ఉన్నాడంటే ఎంతమందికి ముడుపులు అందాయో అర్థం చేసుకొనవచ్చు. నిరుపేదలు నివసించేందుకు ఎక్కడైనా ప్రభుత్వ భూమిలో చిన్న పాక వేసుకుంటే పీకే పందిరి వేసే అధికారులకు కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ చెరువులు, భూములను కొంతమంది గిరిజనేతర వ్యక్తులు చెరబడుతుంటే ద్రౌపతి వస్త్రాపహరనంలో వేడుక చూసినట్లు కొంతమంది అధికారులు చూడడం సిగ్గుచేటు. ఏజెన్సీ ప్రాంతంలోని ప్రతి అంగుళం భూమిపై గిరిజనులకు మాత్రమే హక్కు ఉంటే కొంతమంది గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని వారిని అడ్డం పెట్టుకొని బడా బాబులు ఏజెన్సీ ప్రాంత భూములను చెరపడుతూ కోట్లాది రూపాయలను పోగేసుకుంటున్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని ప్రభుత్వ భూములను కాపాడేందుకు జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులకు తగువిధంగా ఆదేశించి ఎవరైనా ప్రభుత్వ భూములను, చెరువులను కబ్జా చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పలు గిరిజన సంఘాల నాయకులు, ప్రజలు కోరుతున్నారు.

# చెన్నై సౌత్ నుంచి తమిళిసై పోటీ



**చెన్నై (ప్రశ్న న్యూస్):** లోక్‌సభ ఎన్నికల కోసం తమిళనాడులో తొమ్మిది మంది అభ్యర్థులతో కూడిన మూడో జాబితాను బీజేపీ గురువారం విడుదల చేసింది. తమిళనాడు బీజేపీ చీఫ్ కె.అన్నామలై కోయంబత్తూరు నుంచి, తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ చెన్నై (సౌత్), కేంద్రమంత్రి ఎల్.మురుగన్ నీలగిరి నుంచి, నైనార్ నాగేంద్రన్ తిరునల్వేలి నుంచి పోటీ చేయనున్నారు. ఈ జాబితాలో రాధాకృష్ణన్, టీఆర్ పరివేందర్, నరసింహన్, ఏసీ షణ్ముగం కూడా ఉన్నారు. ఇక రాధాకృష్ణన్ కన్యాకుమారి నుంచి, నాగేంద్రన్ తూత్తుకుడి నుంచి, టీఆర్ పరివేందర్ పెరంబళూర్ నుంచి, కృష్ణగిరి నుంచి సి. నరసింహన్ పోటీ చేయనున్నారు. వెల్లూరు బరిలో ఏసీ షణ్ముగం ఉన్నారు. ఇటీవలే తెలంగాణ, పుదుచ్చేరి గవర్నర్ పదవికి రాజీనామా చేసిన అనంతరం తమిళిసై సౌందర రాజన్ సొంత గూటికి చేరుకున్నారు. ముందుగా అనుకున్నట్లే చెన్నై సౌత్ నుంచి ఆమె లోక్ సభ ఎన్నికల బరిలో ఉండనున్నారు.

# అడవులతోనే మానవ మనుగడ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** అడవులను సంరక్షించుకునే దిశగా అడుగులు వేయాలని మంత్రి కొండా సురేఖ అన్నారు. అడవులు తగ్గి పర్యావణంలో సమతుల్యత లోపించి విపత్తుల బారిన పడుతున్నామని చెప్పారు. ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా మంత్రి స్పందించారు. తెలంగాణలో 24.05 శాతం ఉన్న అడవుల విస్తీర్ణాన్ని జాతీయ అటవీ విధానం ప్రకారం 33 శాతానికి పెంచే దిశగా కార్యాచరణను అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రకృతి మాత్రమే శాశ్వతమైనదనే సత్యాన్ని గుర్తిస్తే బాగుంటుందని మంత్రి అన్నారు. మానవ మనుగడకు ఆధారంగా నిలుస్తున్న అడవులను జాగ్రత్తగా కాపాడుకునేలా ఉద్యమించాలని కోరారు. ప్రకృతిని సంరక్షిస్తూ, ప్రకృతితో మమేకమై జీవించడమే అర్థవంతమైన జీవితమని తెలిపారు. అడవులను జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉన్నదని చెప్పారు. 'అడవులు, ఆవిష్కరణలు : మెరుగైన ప్రపంచం కోసం కొత్త పరిష్కారాలు' థీమ్ తో ప్రపంచవ్యాప్తంగా అటవీ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని మంత్రి సురేఖ తెలిపారు.

# ప్రధాని మోడీ సభలో భద్రతా వైఫల్యం

## - నివేదిక కోరిన కేంద్ర ఎన్నికల సంఘం

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొన్న సభలో భద్రతా వైఫల్యంపై కేంద్ర ఎన్నికల సంఘం సీరియస్ అయింది. దీనిపై నివేదిక ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనాను కోరింది. త్వరగా విచారణ పూర్తిచేసి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. ఈనెల 17న చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడిలో భాజపా, తెదేపా, జనసేన కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన 'ప్రజాగళం' సభలో ప్రధాని మోదీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సభలో పోలీసుల వైఫల్యం అడుగడుగునా కనిపించింది. పల్నాడు ఎస్పీ రవిశంకర్‌రెడ్డి తన యంత్రాంగంతో బందోబస్తు విధులు సమర్థంగా చేయించటంలో విఫలమయ్యారని విపక్షాలు ఆరోపించాయి. ప్రధాని సభలో జరిగిన తొక్కిసలాట, రభసే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నాయి. ప్రధాన వేదికకు సమీపంలో ఉన్న గ్యాలరీలోనే నీళ్ల సీసా విసరడం, వేదిక ముందు తోపులాట చోటుచేసుకున్నా పట్టించుకోలేదు. వీవీఐపీ, మీడియా గ్యాలరీల్లోకి కార్యకర్తలు చొచ్చుకువచ్చి తోపులాటకు దిగినా పోలీసులు ప్రేక్షకపాత్రకే పరిమితమయ్యారు. పోలీసుల వైఫల్యంపై ఫిర్యాదులు అందడంతో కేంద్ర ఎన్నికల సంఘం స్పందించింది.

# చిత్రపురి కేసులో నిజాలు బయటపెట్టాలి: ఆర్ఎస్పీ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** చిత్రపురి సిటీలో రూ. 3 వేల కోట్ల భూదందా జరిగిందని ఆరోపణ వస్తే ఆధారాలతో స్పందించాల్సింది పోయి దౌర్జన్యంగా అక్రమ కేసు పెట్టి, సెల్‌ఫోన్‌ను సీజ్ చేయడం ఏంటి రేవంత్ రెడ్డి గారు అని బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. అంటే కుంభకోణం బరాబర్ జరిగిందన్న మాట. దాని నుండి ప్రజల దృష్టి మరల్చడానికే తమ యువనేత, తెలంగాణ పోరాట యోధుడు మన్నె క్రిశాంక్ ఫోన్ సీజ్ చేశారు. దీన్నే పోలీసు భాషలో అటెన్షన్ డైవర్షన్ అంటారు. ఈ గ్యాంగ్‌లు బ్యాంకుల ముందు తచ్చాడుతూ ఖాతాదారుల మీద రంగు చల్లి వాళ్ల పైసలనెత్తుకొని పారిపోతారు. ఈ గ్యాంగ్‌లు నేడు తెలంగాణలో రాజ్యమేలుతున్నవి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588